ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మే 1, 2026 | సంపుటి - 22 | సంచిక 212 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


అర్హులైన జర్నలిస్టులందరికీ

## అక్రిడిటేషన్లు ఇస్తాం

15 రోజుల్లో అర్హులందరికీ కార్డుల మంజూరు పూర్తి చేస్తాం

**అక్రిడిటేషన్ కార్డులను అందచేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్, నినాదం:**
జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. గురువారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టులకు ఈ కారులను పంపిణీ చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కారులు అందజేస్తామని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి రెండో ఆలోచన లేదని స్పష్టం చేశారు.

2లో..

## కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం

శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

### మేడే శుభాకాంక్షలు తెలిపిన సీఎం

మే డే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు.

2

## సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌తో జవాబుదారీతనం

- విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి
- వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 30(నినాదం):** విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖ, బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్ మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్ మెంట్‌పై సీఎం గురువారం సమీక్ష నిర్వహించారు.

## నేనసలే మంచోడ్ని కాను

- ఇరాన్ అణు ఒప్పందానికి రావాల్సిందే
- అప్పటి వరకు శాంతి ఒప్పందం కుదరదు
- మరోమారు హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

6



వాషింగ్టన్, నినాదం:
దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఘర్షణను ముగించాలనే ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలంటే తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

- భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్
- అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సిఎం భట్టి
- కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తరాదని ఆదేశం

2

**హైదరాబాద్, నినాదం:** రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజా భవన్‌లో విద్యుత్ సరఫరా పై ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

## కొత్త ఆయుధంతో విరుచుకు పడతాం

### అమెరికా అధ్యక్షుడికి ఇరాన్ నేవీ కమాండర్ హెచ్చరిక

2



అమెరికా`ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రమవుతోన్నాయి. ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రు బలగాలపై త్వరలోనే కొత్త ఆయుధంతో విరుచుకుపడనున్నట్లు తెలిపారు.

## 85.25 శాతం ఉత్తీర్ణత

6

- ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల
- 87.90 శాతం ఉత్తీర్ణతతో బాలికలు టాప్
- 96.07శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ఫస్ట్
- సత్తా చాటిన బిసి గురుకులాలు
- 96.02 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు










# కొత్త ఆయుధంతో విరుచుకు పడతాం

**టెహ్రాన్, నినాదం:**

అమెరికా` ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రమవుతోన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రు బలగాలపై త్వరలోనే కొత్త ఆయుధంతో విరుచుకుపడనున్నట్లు తెలిపారు. ఆ ఆయుధం అమెరికాను తీవ్రంగా భయపెడుతుందని హెచ్చరించారు. దిగ్బంధనాన్ని ఎత్తివేస్తేనే.. హర్మ్యూజ్‌ను తెరుస్తామంటూ ఇరాన్ చేసిన ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించారు. ఈ క్రమంలో ఇరాన్ నుంచి తాజా హెచ్చరికలు వచ్చాయి. 'అతిత్వరలో శత్రు బలగాలపై కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం. అది వారిని తీవ్రంగా భయపెట్టనుంది. అది వారి పక్కనే ఉంది. దానితో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అని షారమ్ ఇరానీ పేర్కొన్నారు. అయితే, ఆ ఆయుధం ఏంటి అనే విషయాన్ని మాత్రం ఆయన స్పష్టంగా వెల్లడించలేదు. హర్మ్యూజ్ ను దిగ్బంధించి.. ఇరాన్‌ను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసి, చర్చలకు తీసుకురావాలనే అమెరికా వ్యూహాన్ని ఆయన కొట్టిపారేశారు. అమెరికాకు చెందిన విమాన వాహక నౌక య ఎసఎస్ అబ్రహాం లింకన్‌పై తమ దళాలు దాదాపు ఏడు క్షిపణులతో విరుచుకుపడ్డాయన్నారు. దీంతో అది కొన్ని రోజులు కార్యకలాపాలను నిర్వహించలేకపోయిందన్నారు. అమెరికా దిగ్బంధనం ఉన్నప్పటికీ.. నౌకలు కొన్ని తమ ఓడరేవుల నుంచి వెళ్తున్నాయన్నారు. మరికొన్ని వాటి గమ్యస్థానాలకు కూడా చేరుకుంటున్నాయని వెల్లడించారు. ఈసందర్భంగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తమ ప్రజల కోసం చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన ప్రతిజ్ఞ చేశారు. శత్రువులు పశ్చాత్తాపం చెందేవరకు వారిని దెబ్బ కొడతామన్నారు.

# పెరుగుతున్న ఎండల తీవ్రత



రాష్ట్రంలో భానుడి భగభగలకు తోడు ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వాడకం విపరీతంగా పెరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి వ్యవసాయ అవసరాలు కూడా తోడవడంతో గ్రిడ్‌పై ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ మార్కెట్‌పై ఒత్తిడి ఉన్నప్పటికీ, రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం లోటు రాకుండా పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా అదనపు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులు, తాగునీటి సరఫరా పథకాలు మరియు అత్యవసర సేవలకు విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, జల విద్యుత్ ఉత్పత్తిని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, అన్ని విద్యుత్ సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ స్థిరంగా ఉందని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేశామని అధికారులు మంత్రికి హామీ ఇచ్చారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని, అన్ని వర్గాల వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను కొనసాగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యమని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్షేత్రస్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.

# కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

**ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం**

**టిఆరఎస్ రాసిపెట్టి ఉందంటూ కవిత పోస్ట్**

హైదరాబాద్ : 'తెలంగాణ రక్షణ సేన' పేరును కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది. ఆమె పెట్టుకున్న పేర్ల ఆధారంగా ఈ పేరును ఖరారు చేసింది. దీనిపై కవిత హర్షం వ్యక్తం చేశారు. 'ఈసీ నిబంధనలకు అనుగుణంగా జనవరిలో మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నాం. 3డో ప్రాధాన్యంగా ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించింది. టీఆరఎస్.. నాకు రాసిపెట్టి ఉందేమో! రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ, పునరుజ్జీవం కోసం చేస్తున్న కృషిని కొనసాగిస్తా. రాష్ట్ర అస్తిత్వ పరిరక్షణెళి ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తా' అని కవిత 'ఎక్స' వేదికగా పోస్టు చేశారు. ఈ నెల 25న కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆరఎస'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన బదులు 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఆమోదించింది. టీఆరఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖ అందజేశారు. పార్టీ పేరుపై పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని కవితకు ఈసీ సూచించింది. అదేవిధంగా కొత్త పార్టీ పేరుపై అభ్యంతరాలుంటే 30 రోజుల్లోపు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపింది.

# యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

**ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రస్తుతం అత్యావశ్యకం**

**వీడ్కోలు సన్మానంలో డిజిపి శివధర్ రెడ్డి**

**కొత్త డిజిపి సివి ఆనంద్‌కు అభినందనలు**

హైదరాబాద్ : రాష్ట్ర డీజీపీ బి. శివధర్‌రెడ్డికి తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనమైన వీడ్కోలు లభించింది. గురువారం ఆయన రిటైర్ అవుతున్న సందర్భంగా పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ..32 ఏళ్లు సుదీర్ఘకాలంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు మిగిలాయన్నారు. వృత్తిలో భాగంగా పలు సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. పోలీసింగ్ విధానంలో నేడు అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, యువ పోలీస్ అధికారులు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. సర్వీసులో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పదవీ విరమణ పొందిన శివధర్ రెడ్డికి నూతన డీజీపీగా నియామకమైన సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని పలు సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసిచారు. తన సూచనలు, సలహాలు తీసుకునేందుకు తాను సిద్ధమేనని సీవీ ఆనంద్ తెలిపారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ నడిపించామని తెలిపారు. భవిష్యత్తుకు అనుగుణంగా పోలీస్ శాఖను సిద్ధం చేశామని చెప్పారు. 'నా స్వరాష్ట్రానికి నన్ను డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. సీఎం ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించారు. నేను ఈ స్థాయికి రాడానికి కారణమైన నా గురువులకు ధన్యవాదాలు. యంగ్ పోలీస్ వల్ల పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి. పోలీస్ పవర్ అంటే గౌరవంగా జీవించడం. సమష్టి కృషి వల్లే ఈ స్థాయిలో ఉన్నాను. నా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు. మంచి ఛాలెంజింగ్ అధికారి రాబోతున్నారు.. రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్‌కు అభినందనలు' అని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# నష్టాలతో ప్రారంభమైన మార్కెట్లు

**రూపాయి విలువ 95.07కు చేరిక**

న్యూఢిల్లీ : దేశీయ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం కొసాగుతుండటంతో చమురు ధరలు భగ్గమంటున్నాయి. దాంతో మన సూచీలపై బేర్ పట్టు బిగించింది. దాంతో ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 1000 పాయింట్ల వరకు నష్టపోయింది. ఉదయం సెన్సెక్స్ 868 పాయింట్లు పతనమై, 76,623 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 278 పాయింట్లు క్షీణించి, 23,899 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉండగా.. ఎటర్నల్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రా టెక్ సిమెంట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎంఅండఎం షేర్లు నష్టాల్లో ఉన్నాయి. అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది. ఉదయం సెషన్‌లో తొలిసారి ఏకంగా 95.07 వద్ద ప్రారంభమై.. సరికొత్త జీవనకాల కనిష్ఠాన్ని తాకింది.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇస్తాం



ఒకవేళ కార్డు పొందిన తర్వాత ఎవరైనా సంస్థ మారితే, ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేస్తే వారి కార్డులను తొలగించబోమని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అక్రిడిటేషన్ల సంఖ్య 32 వేల నుండి 35 వేల మధ్య ఉండేదని, తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీవోల వల్ల సుమారు 46 వేల మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్డుల్లో 2500 మందికి క్లియరెన్స్ ఇచ్చామని, జిల్లా స్థాయి కార్డుల మంజూరుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో అర్హులందరికీ కార్డుల మంజూరు పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. కొత్త దరఖాస్తులకు ఒక గడువు నిర్ణయించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఖచ్చితమైన సంఖ్య తెలిస్తే, దాని ఆధారంగా జర్నలిస్టుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పాత కార్డుల గడువు ముగియడంతో, యుద్ధ ప్రాతిపదికన కొత్త కార్డుల జారీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌తో జవాబుదారీతనం

గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని... వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు.సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని... సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని, అలా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలన్నారు. ప్రతి విద్యార్థికి వారికి అవసరమైన సామగ్రి అంతా అందిందా లేదా అనే దానిని చెక్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి క్వాలిటీ... వాటిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేందుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి ఒక కమిటీని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయాదేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, బిసి కార్యదర్శి బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం



మే డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు. శ్రామికులే తమ ప్రభుత్వ అభివ ద్ధిలో అసలైన భాగస్వామ్యులని...

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివ ద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామన్నారు. తెలంగాణ గిగ్, ప్లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు తీసుకువచ్చినట్టు తెలిపారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. దాంతోపాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు వివరించారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా.. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

**తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి**

**తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురిసే అవకాశం**

హైదరాబాద్ /అమరావతి : తెలుగు రాష్టాల్లో ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. ద్రోణి ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వచ్చే 3 రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు వి దుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.వి ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఫలితంగా.. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతా 3రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా పిడుగులతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో గంటకు 50`60 కిలోవి టర్ల వేగంతో గాలులు వీచే అవకాశముంది. శుక్ర, శనివారాల్లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవడం సహా గంటకు సుమారు 40 ` 50 కిలోవి టర్ల వేగంతో గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో వేడి, తేమ సహా అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడనున్నట్టు సమాచారం. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. ద్రోణి/వాయు అస్థిరత ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు వి దుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.వి . ఎత్తులో విస్తరించి ఉంది. అంతర్గత మహారాష్ట్ర సహా దానిని ఆనుకుని ఉన్న తెలంగాణపై సముద్ర మట్టానికి 3.1 కి.వి . ఎత్తులో ఒక ప్రతిచక్రవాత వలయం ఏర్పడింది. దీంతో రానున్న మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉంది.ఇదిలావుంటే తెలుగు రాష్టాల్లో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్, వరంగల్, ఆదిలాబాద్, విశాఖ, విజయవాడ, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. తెలంగాణలో వడదెబ్బ మృతుల సంఖ్య పెరిగిపోతోంది. పగలంతా ఎండ కొడుతుండగా.. సాయంత్రం మాత్రం అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు గురు, శుక్రవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఏపీలోనూ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు.

# మైక్రో ఫైనాన్స్ స్కామ్ కేసు

**మంగ్లీ సోదరుడి అకౌంట్‌కు డబ్బులు**

**నిందితుడు రమావత్ మధు ట్రాన్స్‌ఫర్**

**బ్యాంకర్లను వివరాలు కోరిన పోలీసులు**

హైదరాబాద్ : తెలుగు రాష్టాల్లో సంచలనం స ష్టిస్తోన్న మైక్రో ఫైనాన్స్ స్కామ్ కేసు కీలక మలుపు తిరిగింది. సింగర్ మంగ్లీ సోదరుడు శివ చౌహాన్ అకౌంట్‌కు నిందితుడు రమావత్ మధు నగదు పంపినట్లు పోలీసులు గుర్తించారు. కేసు విచారణలో భాగంగా రమావత్ మధు అకౌంట్‌ను పరిశీలించగా.. మంగ్లీ సోదరుడు శివ చౌహాన్ అకౌంట్‌కు డబ్బులు పంపినట్లు తేలింది. 3సార్లు నగదు ట్రాన్స్‌ఫర్ అయినట్లు పోలీసులు గుర్తించారు. డబ్బులు పడిన రోజే ఖాతా నుంచి విత్ డ్రా చేసినట్లు నిర్ధారించారు. అయితే, ఎంత మేర నగదు ట్రాన్స్‌ఫర్ అయ్యిందో అధికారులు ఇంకా వెల్లడించలేదు. మరోవైపు రమావత్ మధు అకౌంట్‌ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం(ఈవోడబ్ల్యూ) సీజ్ చేసింది. రమావత్ మధు, హిమకాంత్‌రెడ్డి, శివ చౌహాన్‌కు చెందిన అకౌంట్ల పూర్తి వివరాలను ఇవ్వాలని సంబంధిత బ్యాంకులకు పోలీసులు లేఖ రాశారు. మరోవైపు నిందితులతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఈ కేసులో తమ పేర్లను అనవసరంగా లాగుతున్నారని మంగ్లీ, ఆమె సోదరుడు శివ చౌహాన్ ఆరోపిస్తున్నారు. కాగా, నిందితుడు రమావత్ మధు.. అధిక వడ్డీ పేరుతో వేల మంది నుంచి వందల కోట్ల రూపాయలు వసూలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు.

## జనగామ మున్సిపల్ కౌన్సిల్‌లో ఉద్రిక్తత

**వైస్‌చైర్మన్‌కు గౌరవం ఇవ్వలేదంటూ బిఆర్ఎస్ ఆందోళన**

జనగామ : జనగామలో శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఉద్రిక్తంగా మారింది. మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలుకు వేదికపై కుర్చీ ఇవ్వలేదని ఆరోపిస్తూ బీఆరఎస్ నాయకులు నిరసనకు దిగారు. ఈ సమావేశం ప్రారంభమైన వెంటనే వైస్ చైర్మన్‌కు ప్రోటోకాల్ ప్రకారం స్థానం ఇవ్వలేదని బీఆరఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది బీఆరఎస్ నేతలు స్వయంగా కుర్చీ తీసుకువచ్చి వైస్ చైర్మన్‌ను కూర్చోబెట్టడం పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చింది. వివాదం మరింత పెరగడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ ఆదేశాల మేరకు వేదికపై కూర్చున్న వైస్ చైర్మన్‌ను పోలీసులు కిందకు దించారు. ఈ చర్యతో బీఆరఎస్ నాయకులు మరింత అసహనం వ్యక్తం చేశారు.

# మే2న నీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ : నగరంలోని పలు ప్రాంతాలకు మే 2వ తేదీన 24గంటల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం తలెత్తుతుందని వాటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు. ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌లో ఉన్న 1.36ఎంఎల్ సామర్థ్యం గల పాత బ్యాలెన్సింగ్ ట్యాంక్ శుభ్రపరిచే పనులను మే 2న ఉదయం 6గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు చేపట్టనున్నారు. ఈ పనుల నేపథ్యంలో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో లోప్రెజర్‌తో నీటిసరఫరా, గోషామహల్, కార్వాన్, గోల్కొండ, కవాడిగూడ, జూబ్లీహిల్స్ సర్కిళ్ల పరిధుల్లో సరఫరాలో అంతరాయాలు తలెత్తనున్నాయని తెలిపారు. వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం, డాలర్ బలపడడం వంటి కారణాలతో బంగారం ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వెళ్లిన బంగారం ధరలు ప్రస్తుతం తగ్గుతుండడంతో కొనుగోలుదారులకు కొంత ఊరట లభిస్తోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,430గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,37,890గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,580గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,38,040గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదల నమోదు చేశాయి. కిలోకు వంద రూపాయల మేర తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,64,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,54,900గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.రూ.2,64,900గా, బెంగళూరులో రూ.రూ.2,54,900 ఉంది.

# కారంపూడి నగల దోపిడీ

**పోలీసుల అదుపులో నలుగురు నిందితులు**

పల్నాడు, : కారంపూడిలో పట్టపగలే దాడి చేసి బంగారు నగలు చోరీ చేసిన కేసులో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఎప్రిల్ 27న మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో బంగారు నగలు దుకాణాలకు అందించేందుకు వినుకొండకు చెందిన యక్కల శ్రీనివాసరావు కారంపూడి వచ్చారు. అతడిపై నలుగురు వ్యక్తులు దాడి చేసి రూ.కోటి విలువ చేసే ఆభరణాల సంచిని లాక్కెళ్లిన విషయం తెలిసిందే. ఎస్పీ క ష్ణారావు ఆదేశాలతో ఐదు బదాలను నియమించి విచారణ చేపట్టారు. వినుకొండలో శ్రీనివాసరావు ఇంటి నుంచి బయలుదేరిన దగ్గర నుంచి చోరీ జరిగి, దుండగులు పారిపోయే మార్గాల్లో సీసీ ఫుటేజీలను పరిశీలించారు. ఘటన జరిగిన ముందురోజు నిందితులు కారంపూడిలోని పలు ప్రాంతాల్ని పరిశీలించినట్లు సీసీ ఫుటేజీలో గుర్తించారు. నిందితుల్లో ఒకరు గాంధీబొమ్మ సెంటర్లోని ఓ దుకాణంలో శీతల పానీయం తాగి ఫోన్‌పే చేశాడు. అతడి ఫోన్ నంబరు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. వీరికి వినుకొండ, కారంపూడి, పిడుగురాళ్లలో కొందరు సహకరించినట్లు గుర్తించి, వారి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. సాంకేతికత ఆధారాలతో నిందితుల్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# కూటమిని కూల్చేదాకా నిద్రపోను

**అంబటి రాంబాబు ప్రకటన**

కడప : సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కడప జిల్లా వేంపల్లి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. సీఐ నరసింహులు ఆయన్ను విచారించారు. తెదేపా మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఫిర్యాదు మేరకు ఫిబ్రవరి 1న పోలీసులు అంబటిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. విచారణ అనంతరం అంబటి రాంబాబు పులివెందుల బయలుదేరారు. తప్పుడు వాగ్దానాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని కూలదోసే దాకా తగ్గేదే లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తేల్చి చెప్పారు.

# టీమ్ స్పిరిట్‌తోనే అవార్డు సాధించా

**మనమంతా కలసికట్టుగా పనిచేస్తే అద్భుతాలు**

**'డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స' కార్యక్రమంలో బాబు**



అమరావతి : టీమ్ ఏపీ కృషితోనే బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్`2025 అవార్డు వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు, ఉద్యోగులే రియల్ విన్నర్స్ అని పేర్కొన్నారు. భవిష్యత్ లక్ష్యాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధి వ్యూహాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. విభజన నుంచి అభివృద్ధి వరకు ఈ సమావేశంలో కీలక చర్చలు జరిగాయి. గురువారం బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్`2025 అవార్డు సీఎంకు వచ్చినందుకు మంత్రులు, సీఎస్, డీజీపీ, సెక్రటరీలు, హెచ్వోడీలకు ఆత్మీయ విందు సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ శాఖల్లో చక్కటి పనితీరు కనబరచిన జిల్లా, మండల స్థాయి ఉద్యోగులనూ విందుకు సీఎం ఆహ్వానించారు. 'డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స' అనే పేరుతో సీఎం ఆత్మీయ విందు ఇచ్చారు. డిన్నర్ కంటే ముందు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సమావేశం ప్రారంభం కాగానే చప్పట్లతో సీఎం చంద్రబాబుకు మంత్రులు, అధికారులు, ఉద్యోగులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా మంత్రి పయ్యావుల కేశవ్ వ్యవహరించారు. ఈ విందుకు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర విభజన, వైసీపీ హయాంలో జరిగిన పరిణామాలను ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సీఎం చంద్రబాబు డీఎనఏలోనే సంస్కరణలు ఉన్నాయని పయ్యావుల వ్యాఖ్యానించారు. విద్యుత్, ఓపెన్ స్కై పాలసీ, టెలికాం రంగం, ఐటీ, డ్రిప్ ఇరిగేషన్, పీపీపీ వంటి రంగాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడే సంస్కరణలు తీసుకువచ్చారని పయ్యావుల ప్రస్తావించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, చేరుకోవాల్సిన లక్ష్యాలు, అనుసరించాల్సిన వ్యూహాలు, విధానాలపై ఈ సమావేశంలో సీఎం చర్చించారు. డిన్నర్ విత్ రియల్ విన్నర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరును మంత్రి నారా లోకేశ్ వివరించారు. ప్రభుత్వంలో ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత దాన్ని అమలు చేసేందుకు మంత్రులు, అధికారుల వెంటపడి టాస్క్ పూర్తి చేయించే బాధ్యతలను సీఎం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. పరిపాలనలోనూ, రాజకీయాల్లోనూ ఎలాంటి ఇగోలకు పోకుండా పనిచేసే వ్యక్తి చంద్రబాబు అని వ్యాఖ్యానించారు. పెట్టుబడులను తీసుకువచ్చే విషయంలో, పారిశ్రామిక వేత్తలను కలిసే విషయంలో ఇగోలను పక్కన పెట్టి టీమ్ స్ఫూర్తితో పని చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు చాలా సందర్భాల్లో 1995`1999 పాలన గురించి చెబుతారని... ఇకపై 2024`29 పాలన గురించి చెప్పుకునేలా తాము పనిచేస్తామని పేర్కొన్నారు. మంత్రులు, అధికారులు ఒక టీంగా పనిచేసి లక్ష్యాలను సాధించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లక్ష్యాన్ని చేరుకున్న ప్రతీసారి మంత్రులకు సీఎం మరో కొత్త లక్ష్యాన్ని నిర్దేశిస్తారని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. రీసెర్చ్ సెంటర్లుగా య నివర్సిటీలు పనిచేస్తాయని మంత్రి లోకేశ్ వివరించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కోర్సులు తీసుకువస్తామని తెలిపారు. టెక్నాలజీ కాంపిటెన్సీ వచ్చేలా విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర యువతకు అంతర్జాతీయస్థాయిలో అత్యుత్తమ నైపుణ్యాలు నేర్పిస్తామని వెల్లడించారు. ఉద్యోగాల కల్పనపై సవి క త పోర్టల్ ద్వారా సమాచారం అందజేస్తామని అన్నారు. పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివ ద్ధిపై సీఎం చంద్రబాబు సవి క్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పాఠ్యాంశాలు తీసుకువస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# పరీక్షలు ఏవైనా విద్యార్థుల విజయాలకు చిరునామాగా శ్రీచైతన్య

**రెండు తెలుగు రాష్ట్రాల పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు**




**హైదరాబాద్ , ఏప్రిల్ 30(నినాదం) :** శ్రీ చైతన్య పాఠశాల తెలుగు రాష్ట్రాల 10వ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో సరికొత్త రికార్డులను సృష్టించింది. ఆంధ్రప్రదేశ్ ఫలితాల్లో 600 మార్కులకు గాను 599 మార్కులతో స్టేట్ టాప్ మార్కును సాధించి ఆల్ టైమ్ రికార్డ్ నెలకొల్పగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆ ఒక్క విద్యార్థి కూడా తమ పాఠశాల వారేనని డైరెక్టర్ సీమ వెల్లడించారు. ఏపీలో 590 కంటే ఎక్కువ మార్కులు 1,245 మంది, 580 కంటే ఎక్కువ మార్కులు 4,352 మంది సాధించగా, వివిధ సబ్జెక్టుల్లో ఏకంగా 14,703 మంది 100/100 మార్కులు సాధించారు. మరోవైపు తెలంగాణ పదవ తరగతి ఫలితాల్లో కూడా 597 టాప్ మార్కుతో శ్రీ చైతన్య అగ్రస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. తెలంగాణలో 580 పైన మార్కులు 829 మంది విద్యార్థులు సాధించగా, మొత్తం 99.7% ఉత్తీర్ణతతో పాటు 132 బ్రాంచ్ లు వంద శాతం ఫలితాలను నమోదు చేశాయనీ, సబ్జెక్టుల వారీగా తెలంగాణలో మొత్తం 77,739 ఏ గ్రేడ్లు రాగా, వివిధ సబ్జెక్టుల్లో 2,441 మంది విద్యార్థులు 100/100 మార్కులు కైవసం చేసుకున్నారని శ్రీ చైతన్య యాజ మాన్యం తెలిపింది. కేవలం బోర్డు పరీక్షల్లోనే కాకుండా జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన జెఈఈ మెయిన్స్ ఓపెన్ కేటగిరీలో 100 లోపు 12 ర్యాంకులు, సీబీఎస్ఈ 10వ తరగతిలో 499/500 మార్కులతో తమ విద్యార్థులు ఘనవిజయం సాధించారని సీమ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని మెజారిటీ జిల్లాలు, మండలాలు పట్టణాల్లో శ్రీ చైతన్య అగ్రగామిగా నిలిచిందని, ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు ఆమె అభినందనలు తెలిపారు.


# పంకజ్ పాలీమర్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 'ఇ' బ్లాక్, 5వ అంతస్తు, 105, సూర్య టవర్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ.
టెలిఫోన్ నెం. 040-27897743, 27897744, ఇ-మెయిల్: info@pankajpolymers.com, వెబ్‌సైట్: www.pankajpolymers.com,
CIN: L24134TG1992PLCO14419

(రూ. లక్షలలో)

**31 మార్చి, 2026తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరపు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల సారాంశము**

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సరపు ముగింపు | |
|---|---|---|---|---|---|
| | 31.03.2026 ఆడిట్‌అయినవి | 31.12.2025 ఆడిట్‌కానివి | 31.03.2025 ఆడిట్‌అయినవి | 31.03.2026 ఆడిట్‌అయినవి | 31.03.2025 ఆడిట్‌అయినవి |
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 119.72 | 19.13 | 105.32 | 461.12 | 227.36 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్నుకు పూర్వము మరియు మినహాయించిన ఐటమ్స్) | 26.71 | 2.09 | (1.01) | 229.47 | (13.54) |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన ఐటమ్స్ తర్వాత) | 26.71 | 2.09 | (1.01) | 229.47 | (13.54) |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన ఐటమ్స్ తర్వాత) | 9.80 | 2.09 | (0.93) | 219.64 | (12.94) |
| ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/నష్టం పన్ను తర్వాత మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తర్వాత కలిగివుంటాయి) | 2.60 | 2.08 | (0.93) | 212.43 | (12.94) |
| ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-) | 554.39 | 554.39 | 554.39 | 554.39 | 554.39 |
| ఇతర ఈక్విటీ | | | | 750.20 | 537.77 |
| ప్రస్తుతకాలమునకు ఒక్కో వాటాకు ఆదాయములు (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-) -బేసిక్ & డైల్యూటెడ్: (రూ. లలో) | 0.17 | 0.04 | (0.02) | 3.96 | (0.23) |

గమనికలు:
1. 31 మార్చి, 2026తో ముగిసిన పైన తెలిపిన త్రైమాసికపు మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. ఆడిటర్ రిపోర్ట్‌తో కూడిన ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.pankajpolymers.com వద్ద కూడా లభ్యమగును.
2. 31 మార్చి, 2026తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరపు ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడిన మరియు 30 ఏప్రిల్, 2026న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి. పై ఫలితాలు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లచే సమీక్షించబడినవి.

బోర్డు డైరెక్టర్ల తరఫున మరియు కొరకు
పంకజ్ గోయెల్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00010059

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 30-04-2026


# ఎస్‌హెచ్‌జిల సాధికారతే లక్ష్యం

**ఎస్ హెచ్ జి ల ఏర్పాటుపై ప్రత్యేక సమీక్షలో**
**జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 30( నినాదం):** మహిళా సాధికారతే ఎస్ హెచ్ జి ల లక్ష్యమని జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం జోనల్ పరిధిలోని అర్బన్ కమ్యూనిటీ డవలప్‌మెంట్ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ సామాజిక అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఆయన అంచనా వేశారు. 99 డేస్ ఆఫ్ యాక్షన్ ప్లాన్ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా జోన్ వ్యాప్తంగా ఇప్పటివరకు 195 స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి మహిళా గ్రూపులో భాగస్వామి అయ్యేలా చూడాలని సూచించారు. కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, వార్డు స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎస్ హెచ్ జిలు ఒక బలమైన వేదిక అని, వారిని ప్రోత్సహించడం ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబాన్ని స్వయం సహాయక సంఘాల్లో చేర్చి, వారి ఆర్థిక సాధికారతకు బాటలు వేయడమే అన్నారు. రాబోయే రోజుల్లో సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి, కొత్త గ్రూపుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వంత ఇంట్లో చక్కటి జీవితాన్ని ఆస్వాదించండి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, ఏప్రిల్ 30(నినాదం):** స్వంత ఇంటి చింత తీరింది ఇక చక్కటి జీవితాన్ని అస్వాదించాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ప్రభుత్వం ఇల్లు లేని వారికి ఇంటిని మంజురీ చేస్తుందని అన్నారు. గురువారం జిల్లా పరిధిలోని వికారాబాద్ నియోజకవర్గం బురంతపల్లి మరియు ధారూర్ మండలం గురుదొట్ల, కుక్కింద గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేసి, లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. ఈసందర్భంగా ఇళ్ళ యజమానులకు శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలు అందించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC0039179, రిజిస్టర్డ్ ఆఫీస్: 8/596 ఎ, పద్మప్రభ బిల్డింగ్, శ్రీరామ స్వామి దేవాలయం దగ్గర, చేర్పు-త్రిప్రయార్ రోడ్, త్రిప్రయార్, త్రిస్సూర్, కేరళ-680567.

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E), తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును)లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్ (1)లోని క్లాజ్ (m) లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశములలో బ్రాంచీలు కలిగి ఉండి మరియు రిజిస్టర్డ్ ఆఫీస్: 8/596 ఎ, పద్మప్రభ బిల్డింగ్, శ్రీరామ స్వామి దేవాలయం దగ్గర, చేర్పు-త్రిప్రయార్ రోడ్, త్రిప్రయార్, త్రిస్సూర్, కేరళ-680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి నివాస యూనిట్ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేయుచున్నారు. దిగువ తెలిపిన టేబుల్‌లోని కాలమ్ నెం. 2 లో తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFIN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ అట్టి నోటీసులు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. వారి కొరకు మరియు అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచారం కొరకు ఈ బహిరంగ నోటీసు జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెం./బ్రాంచ్ | అసక్తి వ్యక్తీకరించిన సెక్యూర్డ్ అస్తి యొక్క వివరణ | ఎన్‌పి తేది | నోటీసు పంపిన తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | బీనవేని సురేష్, బీనవేణి మాధవి, మొహమ్మద్ రాజా సాహెబ్/ NLAP0111010108/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | కరీంనగర్ జిల్లా పిన్: 505122, హుజూరాబాద్ తాలూకా, సిరిసేడు గ్రా॥, కరీంనగర్ జిల్లా, ఎల్లంతకుంట మం॥, సిరిసేడు వద్ద సర్వే నెం. 428ఎ/2లో 847 చ॥గ॥ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మహేందర్ రెడ్డి యొక్క ఖాళీ స్థలం, పడమర: రఘునందన్ రెడ్డి మరియు చిన్న భద్రయ్య ల యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: కెనాల్, ఉత్తరం: జి.పి. రోడ్డు మరియు రఘునందన్ రెడ్డి యొక్క ఖాళీ స్థలం. | 18-09-2025 | 18-09-2025 & రూ. 2,54,067/- |
| 2 | బొబ్బిలి భాస్కర్, బొబ్బిలి గంగా శంకర్, మాస్టర్ శ్రీకాంత్/ NLAP0111013555/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ పిన్: 503202, రిజిస్ట్రేషన్ & సబ్ జిల్లా బోధన్, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ జిల్లా, యెడపల్లి మం॥, తానాకలాన్ గ్రామపంచాయితీ పరిధిలోని తానాకలాన్ గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 2898.00 చ॥అ॥లు లేదా 322.00 చ॥గ॥ల విస్తీర్ణముతో ఖాళీ స్థలం జి.పి. నెం. 4-109/164/9 (అసెస్మెంట్ నెం. 992) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆర్ & బి రోడ్డు, పడమర: కొనుగోలుదారుని ఖాళీ స్థలం తరువాత కాలువ, దక్షిణం: గంగా శంకర్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: బి. మల్లేశం యొక్క ఖాళీ స్థలం. | 28-02-2026 | 06-03-2026 & రూ. 2,68,828/- |
| 3 | మెట్రమ్ విజయ్ కుమార్, మెట్రమ్ ప్రీతి, కంజర్ల లక్ష్మణ్ కుమార్/ NLAP0111011556/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ పిన్: 503230, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, ముదక్‌పల్లి గ్రా॥లోని గ్రామ పంచాయితీ పరిమితులలోని నిజామాబాద్ జిల్లా, ముగ్పల్ మం॥, ముదక్‌పల్లి గ్రా॥ వద్ద జీపి. నెం. (3-56) ఆవరణము గల ఖాళీ స్థలంతో ప్రస్తుతమున్న ఎం.టి. మరియు టిన్ షీట్ రూఫ్ గృహము యావదాస్తి. మొత్తం ప్లాట్ ఏరియా (133.33) చ॥గ॥లు లేదా (111.47) చ॥మీ॥లు. సరిహద్దులు: తూర్పు: కెనాల్, పడమర: పట్ల సాయిలు మరియు పోతన్న ల ఇల్లు మరియు 10'.0" కామన్ ప్యాసేజ్ తరువాత జి.పి. రోడ్డు, దక్షిణం: పాట్ల సుధాకర్ యొక్క ఇల్లు, ఉత్తరం: కాంతి సాయన్న యొక్క ఖాళీ స్థలం. | 28-02-2026 | 06-03-2026 & రూ. 2,67,347/- |

కావున ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావలసిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధింత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా అస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీసు సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా ఏ సమయములోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనవచ్చునని మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ అస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 01/05/2026, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్


# భక్తిశ్రద్ధలతో పెదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన చేయాలి

**అమీన్‌పూర్ ఆలయ చైర్మన్ నీలం భిక్షపతి**

**అమీన్ పూర్, ఏప్రిల్ 30, (నినాదం) :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ పెదమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి రావాల్సిందిగా కోరుతూ అమీన్‌పూర్ సామక్క సారలమ్మ ఆలయ చైర్మన్ నీలం భిక్షపతి కి ఆహ్వాన పత్రికను అందజేశారు. గురువారం నాడు కానుకుంట గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనను కలిసి మే 8న జరిగే ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నీలం భిక్షపతి మాట్లాడుతూ: గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం వల్ల ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. కానుకుంట గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో అమ్మవారి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. మే 8వ తేదీన జరిగే విగ్రహ ప్రతిష్ఠాపన మరియు హవన కార్యక్రమాల్లో తాను పాల్గొంటానని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతిని, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమ వివరాలు: కానుకుంటలో మే 6వ తేదీ నుండి మే 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు జరగనున్నాయి. మే 8వ తేదీన ఉదయం విగ్రహ ప్రతిష్ఠాపన, హవనం, పూర్ణాహుతి మరియు



అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానుకుంట గ్రామ పెద్దలు, యువకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశంలో ప్రభుత్వ ఆసుపత్రిలో .. ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు అరుదైన చికిత్స..

**ఈ తరహా ఆపరేషన్లు అత్యంత అరుదు..**
**ఉస్మానియా ఆసుపత్రి వైద్యుల ఘనత..**
**18 నెలల బాలునికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్..**
**10 కిలోల బరువున్న చిన్నారికి.. 240 గ్రాముల లివర్ అమర్చిన వైద్యులు..**
**14 గంటల పాటు కొనసాగిన శస్త్ర చికిత్స..**
**నిలకడగా బాలుని ఆరోగ్యం..**
**వైద్యులను అభినందించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**హైదరాబాద్ , ఏప్రిల్ 30(నినాదం) :** ఉస్మానియా జనరల్ హాస్పిటల్ డాక్టర్లు మరోసారి తమ సత్తా చాటుకున్నారు. గ్లైకోజెన్ స్టోరేజ్ అనే అరుదైన డిసీజ్‌తో బాధపడుతున్న 18 నెలల చిన్నారికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్రచికిత్స విజయవంతంగా చేశారు. కేవలం 10 కిలోల బరువు ఉన్న బాలునికి.. సుమారు 14 గంటల పాటు శ్రమించి 240 గ్రాముల లివర్ అమర్చారు. ప్రస్తుతం బాబు ఆరోగ్యం నిలకడగా ఉందని శస్త్ర చికిత్స బృందానికి నేతృత్వం వహించిన డాక్టర్ మధుసూదన్ వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి చెందిన మహ్మద్ ఇర్ఫాన్, సాజియా దంపతుల 18 నెలల కుమారుడు అఫన్.. గత కొంతకాలంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. పిల్లాడు తరచుగా ఆకలితో ఏడుస్తుండడం, మత్తుగా ఉండటం, పొట్ట ఉబ్బరం వంటి లక్షణాలతో బాలున్ని తల్లిదండ్రులు ఉస్మానియా హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. డాక్టర్లు ఆ బాలున్ని పరీక్షించి, అవసరమైన వైద్య పరీక్షలు చేయించారు. రక్తంలో షుగర్ లెవల్స్ చాలా తక్కువగా ఉండడం, కొవ్వు పదార్థాలు అధికంగా ఉండటం, కాలేయం అసాధారణంగా విస్తరించి ఉండడాన్ని డాక్టర్లు గుర్తించారు. బాలుని సమస్యపై మరింత లోతుగా అధ్యయనం చేసి, అతను గ్లైకోజెన్ స్టోరేజ్ ( టైప్-xxx) అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్టుగా నిర్ధారించారు. ఈ వ్యాధి శరీరంలో గ్లైకోజెన్‌ను గ్లూకోజ్‌గా మార్చే ఎంజైమ్ లోపంతో ఏర్పడు తుందని, దీని కారణంగా శరీరంలో నిల్వ ఉన్న శక్తిని వినియోగించుకోలేకపోవడం, తరచూ హైపోగ్లైసీమియా, కాలేయం పెద్దగా అవడం, కండ రాల బలహీనత వంటి సమస్యలు తలెత్తుతాయని డాక్టర్ మధుసూదన్ తెలిపారు. దీర్ఘకాలంలో గుండె, మెదడు, కండరాలపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందన్నారు. చిన్నారి అఫన్‌కు అప్పటికే వ్యాధి ముదిరి, పరిస్థితి విషమంగా మారడంతో లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని డాక్టర్లు నిర్ణయించారు. చిన్నారి తండ్రి నుంచి లివర్‌లోని కొంత భాగాన్ని సేకరించి, బాలుడికి అమర్చారు. డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగానికి చెందిన వైద్యుల బృందం సుమారు 14 గంటల పాటు ఈ క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి, బాబుకు పునర్జన్మను ప్రసాదించారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఇప్పటివరకు ఎలాంటి సంక్లిష్టతలు లేకుండా కోలుకుంటున్నాడని డాక్టర్ మధుసూదన్ వెల్లడించారు. కార్పొరేట్ హాస్పిటల్స్‌లో సుమారు 50 లక్షల వరకూ చార్జ్ చేసే ఈ సర్జరీని, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ సహకారంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చేశామని ఉస్మానియా సూపరింటెండెంట్, డాక్టర్ రాకేశ్ సహాయ్ తెలిపారు. ట్రాన్స్‌ప్లాంటేషన్ అనంతరం అవసరమైన మందులను కూడా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఇలాంటి శస్త్రచికిత్సలు చాలా అరుదుగా జరుగుతాయని, ముఖ్యంగా గ్లైకోజెన్ స్టోరేజ్ డిసీజ్ వంటి అరుదైన వ్యాధులకు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ నిర్వహించడం వైద్య రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని డాక్టర్లు తెలిపారు. కేవలం 10 కిలోల బరువున్న చిన్నారికి అత్యంత అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడిన ఉస్మానియా డాక్టర్ల బృందాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న డాక్టర్ల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించారని మంత్రి కొనియాడారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తున్న వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా లక్షల మంది పేషెంట్లకు ఉచిత వైద్య సేవలు అందుతున్నాయని మంత్రి గుర్తు చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం

**రోడ్డు పనులు ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి కెనెడీ ది గ్లోబల్ స్కూల్ నుండి నందనవనం కాలనీ వరకు మంజూరైన రోడ్డు నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్థానిక పార్టీ ముఖ్యనేతలతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు సహకరించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు నిర్మాణంతో పాటు కాలనీవాసులకు ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణారెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, రాజేందర్, జిత్తు, మురళి, కిశోర్, మహేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండాలి

**చిలుక మధుర ఉపేందర్ రెడ్డి**



**ఎల్ బినగర్, ఏప్రిల్30 (నినాదం):** కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్టీఆర్ నగర్ డివిజన్ పరిధిలోని 50 యార్డ్స్ వీధిలో గల అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కిశోర బాలికల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధుర ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుర ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే తల్లిదండ్రులకు, అంగన్వాడీ కార్యకర్తలకు తెలియజేయాలని సూచించారు. భద్రత గురించి అవగాహన కల్పించారు. కిశోర బాలికలు మానసికంగా, శరీరకంగా ఎదిగితేనే అన్ని రకాలుగా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు శశికళ సిబ్బంది, కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, పెద్దపూర సైదులు, గుణగంటి రమేష్ గౌడ్, మునిస్వామి, రాజు, విప్లవ్ పాల్గొన్నారు.

# ఆందోల్‌లో పర్యటించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి

**డాకూర్‌లో హెల్త్ క్యాంప్‌ను ప్రారంభం**
**ప్రజలు డాక్టర్ సూచనలు లేకుండా పెయిన్ కిల్లర్లను వాడొద్దు**
**ఆందోల్‌ను హెల్త్ హబ్‌గా అభివృద్ధి**
**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ**



**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్30 (నినాదం):** ఆందోల్ మండలం డాకూర్ గ్రామంలో ధర్మశాస్త్ర ఫౌండేషన్ సహార హాస్పిటల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య, ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. క్యాన్సర్, డయాలసిస్, గుండె సంబంధ , చీజణ చికిత్స లను కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నామన్నారు. డాకూర్ గ్రామానికి చెందిన ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు వెన్ను, కీళ్ల నొప్పుల కోసం డాక్టరు సూచనలు లేకుండా విరివిగా పెయిన్ కిల్లర్ మందు గోళీలు వాడటం వల్ల మూత్రపిండాల లో సమస్యలు వస్తాయని మంత్రి వెల్లడించారు. డాక్టర్ సూచనలు, మందుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందు గోళీలు వాడొద్దని సూచించారు. గ్రామ ప్రజలు వైద్య చికిత్సల కోసం దగ్గర్లో ఉన్న జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రి, సంగారెడ్డి లోని జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు ఉచితంగా అందిస్తున్నామన్నారు ప్రజలు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాదులో క్యాన్సర్ నివారణ కోసం సహారా ఆస్పత్రిలో గ్రామానికి చెందిన సాహసం రాష్ట్ర అధ్యక్షులు, సామాజిక కార్యకర్త డా . ముప్పారం ప్రకాశం ను పరామర్శించడం జరిగిందన్నారు. సామాజిక కార్యకర్త ముప్పారం ప్రకాశం క్యాన్సర్ చికిత్సకు సహారా ఆసుపత్రిలోని వైద్యులు సరైన చికిత్సను అందించడంతో ప్రకాశం త్వరగా కోలుకున్నారన్నారు. డా. ముప్పారపు ప్రకాశం రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాన్సర్ అని తెలిసిన వెంటనే ప్రకాశానికి విలువైన క్యాన్సర్ నివారణకు అవసరమైన మందులను ఉచితంగా అందించి అండగా నిలిచారని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలిపారు. సహారా ఆసుపత్రి వారు డాకూర్ గ్రామంలో మెడికల్ క్యాంపు పెట్టి ప్రజల ఆరోగ్య స్థితిగతులను స్క్రీనింగ్ చేయడాన్ని మంత్రి స్వాగతించారు. ఆశ వర్కర్లను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు లో పాల్గొన్న సహారా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది కి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎంహెచ్ఓ వసంత్ కుమార్, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు.

# వైభవంగా నృసింహ జయంతి వేడుకలు

**పూజల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి,ఏప్రిల్30 (నినాదం):** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గురువారం నృసింహ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాత్పూర్వమే ఆలయ అర్చకులు వేదపండితులు మేళ తాళాలతో పవిత్ర గోదావరీ నదీ జలాలను దేవస్థానానికి తీసుకొచ్చారు. అనంతరం శ్రీ యటరీగానంద నారసింహ స్వామి వారకి పంచామృతాలతో పంచ ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించారు. అభిషేకానంతరం స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. సుగంధ ద్రవ్యాలను సమర్పించి అష్టోత్తర శతనామార్చన హారతి మంత్రపుష్పం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నృసింహ జయంతి సందర్భంగా స్వామివారిని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించారు. సాయంత్రం స్తంబోద్భవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నృసింహ జయంతి సందర్భంగా ధర్మపురి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది.

# ప్రకృతి సోయగాల కేంద్రంగా సోమశిలకు మరింత గుర్తింపు తెస్తాం

## సోమశిలను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలి: నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 30 (నినాదం)**

గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన సోమశిలను స్వయంగా సందర్శించి అక్కడ కొనసాగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సోమశిలలో అమలవుతున్న ఎకో టూరిజం ప్రాజెక్టులు, హేలీ టూరిజం, పర్యాటకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అలాగే 167కే జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న ఐకానిక్ కేబుల్ వంతెన పురోగతిపై సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సోమశిల వంటి ప్రకృతి సోయగాలు కలిగిన ప్రాంతాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి పర్యాటకులకు మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దితే అవి రాష్ట్రానికి ప్రముఖ టూరిజం హబ్‌లుగా ఎదిగే అవకాశముందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తే సోమశిల దేశవ్యాప్తంగా గుర్తింపు





పొందే పర్యాటక కేంద్రంగా మారుతుందన్నారు.

జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పర్యాటకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా సోమశిల అభివృద్ధి పనులకు వేగం తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నల్లమల కొండలు, కృష్ణమ్మ పరవళ్లు, శ్రీశైలం బ్యాక్‌వాటర్స్, అడవుల పచ్చదనం వంటి సహజ సౌందర్యాన్ని పర్యాటకులు ఆస్వాదించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని, అధికారులు కూడా అదే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సోమశిల ప్రాంతం ప్రకృతి అందాలతో ప్రసిద్ధి చెందిందని, ఎకో టూరిజం అభివృద్ధి ద్వారా ప్రకృతి సంపదను కాపాడుతూ పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉందన్నారు. పర్యాటకులకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు, నివాస వసతులు, భద్రతా చర్యలు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.

అలాగే సోమశిల వద్ద కృష్ణా నదిపై నిర్మించనున్న ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణంపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 167కే జాతీయ రహదారిలో భాగంగా నిర్మిస్తున్న ఈ వంతెన పూర్తయితే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానం మరింత మెరుగుపడటమే కాకుండా, సోమశిల ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రవాణా సౌలభ్యం పెరగడంతో పర్యాటకుల రాకపోకలు గణనీయంగా పెరిగే అవకాశముందని తెలిపారు.

పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు చిన్న వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఆర్థిక ప్రగతికి పర్యాటక రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి నాగర్‌కర్నూల్ జిల్లాను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ జిల్లా టూరిజం అధికారి నరసింహ, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# మే 1న మహబూబ్‌నగర్‌లో జాబ్ మేళా

## జిల్లా కలెక్టర్ సి. హెచ్.ప్రియాంక

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 30, (నినాదం):**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి . హెచ్.ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేదీన ఉదయం 9:00 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాలో నారాయణపేట, జిల్లా యువతతో పాటు మహబూబ్నగర్, గద్వాల నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. ప్రభుత్వం 6 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామీణ స్థాయిలో అవగాహన పెంపొందించడం, యువజన మరియు క్రీడా అంశాల అమలును



బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి 23 వరకు యువజన మరియు క్రీడలపై అవగాహన కల్పిస్తూ వారోత్సవాలు నిర్వహించబడతాయన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఆయా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మే 23వ తేదీన నియామక పత్రాలు అందజేయబడతాయన్నారు. అర్హత కలిగిన జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# రామాంజనేయులు మానవతావాది





## అంతరాలులేని సమాజం ఆయన లక్ష్యం
## కొత్తపల్లి జయంతి సభలో ఎమ్మెల్యే వెంకట్రావు

**భద్రాద్రి ఏజెన్సీ ప్రతినిధి (నినాదం)**

తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, చింతకుంట రైతుక్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు మానవత్వ విలువలు తెలిసిన నాయకుడని, ఆయనని ప్రతి రాజకీయ నాయకుడు స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవలో ముందుకు సాగాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రశంసించారు. రామాంజనేయులు జన్మదినం సందర్భంగా గురువారం చర్లలో పది మంది దివ్యాంగులను సన్మానించి వారికి బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ రామాంజనేయులు ఏపనీ చేసినా అందులో ప్రత్యేకత ఉంటుందన్నారు. అసమానతలు లేకుండా అందరం ఒక్కటే అనే భావనతో ఈరోజు దివ్యాంగులను రామాంజనేయులు సన్మానించడం నిజంగా అభినందనీయం అన్నారు. చింతకుంట రైతుక్లబ్ చైర్మన్‌గా పనిచేసి రైతుల మదిలో శాశ్వత రైతుక్లబ్ చైర్మన్‌గా ముద్రపడ్డారని అన్నారు. రామాంజనేయులు మాదిరిగా సమాజం కోసం ఆలోసించే నాయకులు ఈ రోజుల్లో అరుదుగా ఉంటారని తెలిపారు. ఆయురారోగ్యాలతో సమాజానికి ఇలాంటి మహోన్నత సేవలు అందించాలని ఆకాంక్షించారు... ఈ వేడుకలో వివిధ పార్టీల నాయకులు, కొత్తపల్లి అభిమానులు పాల్గొన్నారు..

# మొక్కజొన్న కొనుగోళ్ళను సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లకు విస్తృత ఏర్పాట్లు
## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 30 (నినాదం)**

మొక్కజొన్న కొనుగోలుపై మార్క్ ఫెడ్, పౌరసరఫరాల అధికారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన చర్యలు ముమ్మరం చేసింది ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లను సకాలంలో పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన మొక్కజొన్నను వేగంగా కొనుగోలు చేయాలని



సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు తేమ శాతం పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా టోకెన్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న 18 జిన్నింగ్ మిల్లుల్లో మొక్కజొన్నను కొనుగోలు చేసి నిల్వ ఉంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నిల్వ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, గిడ్డంగులు సరిపోకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సమయానికి తరలించకపోతే సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, అందుకు రవాణా ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా అవకతవకలు లేదా నిర్లక్ష్యం చోటుచేసుకుంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు తమ పరిధిలో చేపడుతున్న చర్యలను వివరించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచి కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పని చేసేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను పెంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.



# వివాహ శుభకార్యములో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మల్లి బాబు యాదవ్

**ఖమ్మం, ఏప్రిల్ 30 (నినాదం ):**

నిప్పుల కొలిమిలా ఉన్న ఎండ, 46 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నప్పటికీ అందులోనూ సింగరేణి ప్రాంతం లో ఇంకాస్త ఉష్ణోగ్రత ఎక్కువ ఉంటుంది. ఇలాంటి ఎండలకు బయటకు వెళ్లవద్దని ప్రభుత్వం హెచ్చరిస్తున్నప్పటికీ వివాహ ముహూర్త బలం లిమిటెడ్ గా ఉండడంతో తప్పనిసరిగా రాజకీయ నాయకులకు, బంధువులకు ఎండ తీవ్రత సమస్యలు అధికంగా ఉండి ఇబ్బంది పడే అవకాశం ఉన్నది. అయినా సరే తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా కారేపల్లి మండలం తొడితలగూడెం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు మోహన్ రావు కూతురు శ్రావ్య శ్రీ–శ్రీకాంత్ ల ( మహబూబాబాద్ పట్టణం, రెడ్డి బజార్ కి చెందిన కీ. శే చేపూరి వెంకటేశ్వర్లు–మాధవి ల కుమారుడు) ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం ఎస్ ఎస్ గార్డెన్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ కార్యక్రమానికి మరియు కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన సిల సాగరపు విజయ – కోటయ్య( లేటు) దంపతుల కుమారుడు నాగేశ్వరరావు–కీర్తి ( వెన్నెల)( ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం కన్నవీడు గ్రామానికి చెందిన ఎర్రబాటి వెంకటేశ్వరరావు– నాగమణి ల కూతురు )ల వివాహ రిసెప్షన్ కు వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి మచ్చ శ్రీనివాసరావు,మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, కలకాలం అన్యోన్య దాంపత్యంతో చల్లగా జీవించాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, ఇల్లందు మండల టిడిపి అధ్యక్షులు పుట్ట ఉపేందర్, , చేపూరి బలరామయ్య బండారు రాములు, కారేపల్లి సర్పంచ్ ధోనిమరియు ఎస్సై గోపి మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం

## ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి ఏప్రిల్ 30 (నినాదం)**

ఆమనగల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన.ఐదవ ఉచిత ఎస్సై కానిస్టేబుల్ శిక్షణ కేంద్రాన్నిఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు,గ్రామాల్లో ఉన్న యువతకు ప్రతిభకు తగిన అవకాశాలను అందించాలనే సంకల్పంతో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో అందరికి అందుబాటులో నాలుగు మండలాల్లో విజయవంతంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తూ. ఆమనగల్ పట్టణంలో ఐదవ పోలీస్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవం అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కలలు కనే యువత ఉన్నారని, కానీ ఆ కలలకు సరైన మార్గం చూపించే వేదికలు చాలా తక్కువగా ఉన్నాయని,ప్రతిభ గ్రామాల్లో ఉంది కానీ అవకాశాలు మాత్రం నగరాలకే పరిమితమైపోయాయి అంటూ,తాను కూడా గ్రామీణ నేపథ్యం నుంచే వచ్చిన వ్యక్తినని,నిరుద్యోగ యువత ఎదుర్కొనే కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు, అవకాశాల కొరత అన్నీ స్వయంగా అనుభ వించానని గుర్తుచేశారు.ఒక కోచింగ్ ఫీజు కూడా కట్టలేక చాలా మంది తమ కలలను అర్ధాంతరంగా వదిలేస్తున్నారని, అలాంటి ఒక్కో కల వెనుక ఒక కుటుంబం భవిష్యత్





ఉంటుంది అని,అందుకే ఎవరూ డబ్బులేక వెనుకబడకూడదనే ఉద్దేశంతో,ప్రతి మండల కేంద్రంలో గ్రామీణ యువతకు అందుబాటులో ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు,ఈ కేంద్రాల్లో కేవలం పాఠ్యాంశాల బోధనే కాకుండా, పాఠ్యపుస్తకాలు కూడా అందిస్తున్నామని,వీటితో పాటు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, మానసిక ధైర్యం మొదలగు వాటిపై దృష్టి పెట్టి పూర్తి స్థాయి అభ్యర్థులుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు,యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకొని సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని తెలియజేశారు,అనంతరం అతిథులు మాట్లాడుతూ సుంకిరెడ్డి చేపడుతున్న ఈ కార్యక్రమం సాధారణ శిక్షణ కేంద్రం కాదని,గ్రామీణ యువత జీవితాలను మలిచే ఒక మహత్తర కార్యక్రమం అని,ఫీజులు కట్టలేక వెనుకబడుతున్న పేద విద్యార్థులకు ఇది ఒక ఆశాకిరణంగా మారిందని,ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో గొప్ప మార్పుకు దారులు వేస్తాయని ,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపుతూ,ఈ శిక్షణ కేంద్రం ద్వారా పెద్ద సంఖ్యలో యువత పోలీస్ అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు, శిక్షణ కేంద్రంలో చేరిన విద్యార్థులు మాట్లాడుతూతమలాంటి వారికి ఇది ఒక అరుదైన అవకాశం అని, మేము ఇలాంటి కోచింగ్ పొందడం అనేది ఖర్చుతో కూడుకున్న పని అని,అన్ని సౌకర్యాలతో ఇప్పుడు అదే శిక్షణ కేంద్రం మా ప్రాంతంలో ఉచితంగా అందుబాటులోకి రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి గొప్ప అవకాశాలను అందిపుచ్చుకునే వేదికను మాకు అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు,కష్టపడి చదివి ఉద్యోగం సాధించి, తమ కుటుంబాల ఆశలను నెరవేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్సై రాంరెడ్డి తో పాటు,సర్పంచ్ కళ్యాణ్,మాజీ ఎంపీటీసీ పంతు నాయక్,మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, ఉపాధ్యాయులు శేఖర్ లతో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్ర శేఖర్,దుడ్డు మల్లేష్,రవి నాయక్,శ్రీను,కృష్ణ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్లలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

**నిజామాబాద్ ప్రతినిధి , ఏప్రిల్ 30 (నినాదం)**

నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ గురువారం ఆయా డివిజన్లలో పర్యటించారు. 53వ డివిజన్ పరిధిలోని హష్మీ కాలనీ, శాంతినగర్, పీలా స్కూల్ తదితర ప్రాంతాలను కాలినడకన సందర్శిస్తూ క్షేత్రస్థాయిలో నెలకొని ఉన్న సమస్యలను పరిశీలించారు. ప్రధానంగా శానిటేషన్ నిర్వహణ, తాగునీటి సరఫరా గురించి స్థానికులను ఆరా తీశారు. అవసరమైన చోట సీ.సీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అక్కడక్కడా రోడ్లపై పేరుకుని ఉన్న చెత్త కుప్పలను గమనించి, వెంటనే తొలగింపజేయాలని ఆదేశించారు. వేసవిలో తాగు నీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నా మని, ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తేవాలని స్థానికులకు సూచించారు. కాగా, నీటి సరఫరా తీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ 9వ డివిజన్ లోని ఆయా ప్రాంతాలను సందర్శించారు. కమిషనర్ వెంట సంబంధిత డివిజన్ల కార్పొరేటర్లు, డిప్యూటీ కమిషనర్ రవి బాబు, అధికారులు ఇనాయత్, సాజిద్ తదితరులు ఉన్నారు.

# సైబర్ మోసాలు-బాల్యం భద్రంపై అవగాహన కార్యక్రమం

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 30 (నినాదం )**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మాహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో గురువారం గట్టు మండలం, గొర్లఖాన్ దొడ్డి గ్రామంలోని రైతు వేదికలో సైబర్ నేరాలు, పిల్లల భద్రత, రక్షణ మరియు అనాథ పిల్లల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా కలెక్టర్ శ్రీ నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో విద్యను మధ్యలో ఆపకూడదని, చదువే భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. రాబోయే తరాలు బలంగా ఎదగాలంటే, దేశం అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే మార్గమని తెలిపారు. అలాగే, బాలికలు ఎలాంటి అవాంఛనీయ ప్రభావాలకు, ఆకర్షణలకు లోనుకాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టం వృథా చెయ్యరాదని కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక నష్టాలు కలుగుతాయని, అలాంటి వివాహాలు నిర్వహించిన తల్లిదండ్రులు, బంధువులు, పురోహితులు, టెంట్ హౌస్ నిర్వాహకులు, సరఫరాదారులు, ఫోటోగ్రాఫర్లు మరియు సహకరించిన వారందరూ చట్టపరమైన చర్యలకు లోనై జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. బాల్య వివాహాల తో శారీరక,మానసిక ఎదుగుదల కుంటు పడుతుందని దీని ప్రభావం రాబోయే తరాల పైన, దేశ ఆర్థిక వ్యవస్థ పైన ప్రభావం చూపుతుందని అన్నారు, చరవాణి వినియోగాన్ని అవసరానికి తగిన విధంగా వాడడం వలన మోసాలను అరికట్టవచ్చని ,ప్రలోభలకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం ప్రొజెక్టర్ ద్వారా బాలల సురక్షిత– అసురక్షిత పరిస్థితుల పైన, బాలల సంరక్షణ పై, దురలవాట్లను దరి చేయనీయకుండా ఉండడం, మొదలైన అంశాల పైన వీడియోస్ ప్రదర్శన నిర్వహించారు అనాథ, నిరాధార మరియు విడిచిపెట్టబడిన పిల్లల వివరాలను సేకరించి, వారికి విద్యలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి అధికారి సునంద ఎంపీడీఓ చెన్నయ్య డీసీపీఓ నరసింహ , ఎస్సై శేఖర్ గౌడ్ , సర్పంచ్ స్వేత గ పంచాయతీ కార్యదర్శి రవి , ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కిరణ్ , చైల్డ్ లైన్ సూపర్వైజర్ నవీన్ , హబ్ కోఆర్డినేటర్ సరోజ , గ్రామస్థులు మరియు బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# పది ఫలితాల్లో నలంద హై స్కూల్ విజయ దుందుభి

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం) :**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నలంద హై స్కూల్ వంద శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల అధ్యక్షులు అట్లూరి మురళీకృష్ణ తెలిపారు. 2026 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో డి.యజ్ఞ శ్రీ 581, సి.హెచ్.సృజిత్ 580 మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. అలాగే 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇంగు శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు నంగునూరు ప్రకాశం ఉన్నారు.



# బొర్రా వెంకటేశ్వర్లు సేవలు చిరస్మరణీయం

**వైరా ఏప్రిల్ 30 (నినాదం)**

సోమవారం వైరా మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, సీ నియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత నేత బొర్రా వెంకటేశ్వర్లు సమాజానికి, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు.గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బొ ర్రా వెంకటేశ్వర్లు ఐదవ వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో తొలుత ఆయన చిత్రపటానికి రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీ లం వెంకట నర్సిరెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావులు మాట్లాడారు నిరుపేద విద్యార్థినీ విద్యార్థులు కళాశాల విద్యకు దూరం కాకుండా ఉండేందుకు వైరాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సౌకర్యాల మెరుగుదలకు,అన్ని గ్రూపుల ఏర్పాటుకు వెంకటేశ్వర్లు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇంటర్మీడియట్ విద్య పూర్తయిన విద్యార్థులందరూ ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివేందుకు తానే స్వయంగా బస్సు పాసులు తన సొంత ఖర్చుతో ఇప్పించే వారిని పేర్కొన్నారు.విద్యా దానం అన్ని దానాలలో కన్నా గొప్పదని భావించిన బొర్రా వెంకటేశ్వర్లు విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక చేయూతను అందించిన దాఖలాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి, దార్న శేఖర్, కాంపాటి శేషగిరి, గరిడేపల్లి కిషోర్, నరసింహారావు,ఐలూరి మోహన్ రెడ్డి, సంగేపు వెంకన్న,పర్సా రవి తదితరులు పాల్గొన్నారు.



# లూజు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 30 (నినాదం)**

రైతులకు లూజు విత్తనాలు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి రాధా పేర్కొన్నారు. గురువారం వడ్డేపల్లి మండలంలోని విత్తన పురుగు మరియు ఎరువుల మందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని మరియు వడ్డేపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ నాగ శేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ లూజు పత్తి విత్తనాలను అనుమతి లేని హె టి పత్తి విత్తనాలను నకిలీ విత్తనాలను గడవు ముగిసిన విత్తనాలను విక్రయించరాదు విక్రయించినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని తెలిపారు. అలాగే రైతులకు ఫెస్టిసైడ్స్ పెస్టిలైజర్స్ ఎరువుల మందులు కొన్న ప్రతి ఒక్కరికి రిసిప్ట్ ఇవ్వాలని పేర్కొన్నారు.

# మణుగూరులో బీభత్సం సృష్టించిన వడగండ్ల వర్షం

## ఒక్కసారిగా చల్లబడ్డ వాతావరణం ... ఊపిరి పీల్చుకున్న జనసంద్రం

**మణుగూరు ఏప్రిల్ 30 (నినాదం):**

గత కొద్ది రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం నిప్పులు కొలిమిలా మండిపోతుంది. గురువారం సాయంత్రం ఆకస్మికంగా కురిసిన వడగళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో మణుగూరు పట్టణంలో ఎక్కడ చూసినా వడగల్లుతో జనం ఆహ్లాదంగా ఊపిరి పీల్చుకున్నారు. నిప్పులు కొలిమిగా మండే వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయింది. దీంతో జనం చల్లటి వాతావరణాన్ని ఆస్వాదించారు. మణుగూరు పట్టణంలో కాలుష్య కోరల్లో ప్రజలు చిక్కుకొని మండుటెండల్ళ ఊపిరాడని పరిస్థితిలో ప్రజలకు రాళ్ల వర్షం కొంత ఊరట కలిగించింది. సింగరేణి కాలరీస్ ఓపెన్ కాస్ట్ గనులతో వేడి ఉధృతంగా వస్తుండేది. మరో పక్క నుంచి భద్రాద్రి పవర్ ప్లాంట్ కాలుష్యంతో చుట్టుపక్కల గ్రామాల్లో జనం ఊపిరి పీల్చుకునే పరిస్థితి కూడా లేదు. ఇంకొక వైపు నుంచి భారీ హెవీ





వాటర్ ప్లాంట్ కాలుష్యం మూడు వైపుల నుంచి వస్తున్న కాలుష్యం మణుగూరు పట్టణ వాసుల ముప్పు తిప్పులు పెడుతూ ఉండేది. దీనికి తోడు ఉదయం 8 నుంచి భానుడు భగభగలాడటంతో అత్యధికంగా 45 నుంచి 46 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదు అవుతూ ఉన్నాయి. దీంతో ఉదయం పది అయిందంటే ప్రజలు ఇంటికే పరిమితం అవుతున్నారు. ప్రధాన రహదారు లన్ని బోసి బోతున్నాయి. సాయంత్రం వేళలో బయటకు వచ్చిన ప్రజలు పల్లారసాలు కూల్డింకులు, కొబ్బరి బోండాలు వైపు ఆకర్షితులవుతున్నారు. వీరి పరిస్థితి ఇలా ఉంటే నిత్యం కష్టజీవుల పరిస్థితి మరీ దినాస్థితికి జారుకుంది. ఒకవైపు ఎండలు మరోవైపు కాలుష్యం మరోవైపు వడగాలుదు దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్న తరుణంలో, వడగండ్ల వర్షం తో ప్రజలు కొంత ఉపశమనం కలిగించింది. పట్టణంలో అనేక ప్రాంతాల్లో వడగళ్లతో ప్రజలు సర్దార్ సర్దార్ గా ఆహ్లాదంగా గడిపారు. సాయంత్రం వేళల్లో వర్షం ప్రభావంతో చల్లటి గాలులువీచడంతో ప్రజలు ఒక్కసారిగా ఉపశమనం కలిగించుకున్నారు.

# శ్రమదోపిడీని ప్రోత్సహిస్తున్న పాలకులు!

సంపాదకీయం

శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది ఏదీ లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. కార్మిక లోకాన్ని తట్టి లేపిన విప్లవకారుడు శ్రీశ్రీ. అయితే దేశంలో ఐటి విప్లవం వచ్చిన తరవాత పాలకులు కార్మికులను పట్టించుకోవడం మానేశారు. నేటికీ వారి బతుకులు ఛిద్రం అవుతున్నా కనీసం పలకరింపులు, సానుభూతి వచనాలు లేవు. ఇప్పుడు కార్మికులంటే కేవలం కర్మాగారాల్లో పనిచేస్తున్నవారే కాదు. రోడ్డువి□ద పడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కార్మికులే. వారికి ముఖ్యంగా ఆరోగ్య, ఆర్థిక భద్రత లేదు. ఆకాశ హర్మ్యాలను కడుతున్నా.. కుటుంబబానికి దూరంగా ఊడిగం చేస్తున్నా కూలీ తప్ప పెద్దగా ప్రయోజనాలు కలగడం లేదు. వీరందరికీ ప్రధానంగా ఆరోగ్య వసతి, పెన్షన్ పథకాలు కలగాలి. పనిచేసే ప్రతి ఒక్కరినీ కార్మికులుగా చూడాలి. వారికి విద్య,ఆరోగ్య, పెన్షన్ భద్రత వంటి కనీస సౌకర్యాలు కలగాలి. అలాగే అసంఘటిత కార్మికులను ఆదుకునే ప్రయత్నాలు చేయాలి. పాలకులంతా ఎసి కార్లలో, విమానాల్లో తిరుగుతూ.. ఎసి బంగలాల్లో నివస్తున్నారు. వీరికి సామాన్యుల కష్టాలు తెలియడం లేదు. ప్రజలు కట్టిన పన్నులతో జల్సాలు చేస్తున్నారు. సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గమే. ఆ శ్రమే వెట్టిచాకిరికి గురవుతోంది. శ్రామికుడు దోపిడీకి గురవుఉతన్నాడు. పరిస్థితులు ఇలాగే ఉంటే.. కష్టించి పని చేసే చేతులు పిడికిళ్లు బిగిస్తాయని గుర్తించాలి. ఉద్యమాలు పుట్టుకొస్తాయి. కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మే డే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. భారతదేశంలో చాలా ఆలస్యంగా కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నాము. 1923 మే 1వ తేదీన మద్రాసులో లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో తొలిసారి ఈ వేడుకలను జరుపుకున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1వ తేదీని సెలవు దినంగా పాటించడం మొదలు పెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి వచ్చాయి. కార్మిక దినోత్సవం సందర్భంగా చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించి అనేక సంక్షేమ పథకాలు పుట్టుకొచ్చాయి. అలాగే సంక్షేమ పథకాల అమలుకు, నిరసన ప్రదర్శనలకు మే 1వ తేదీ వేదికగా మారింది. ముఖ్యంగా మేడే రోజున కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి వారు చేసిన సేవలకు గాను తగిన గుర్తింపు ఇచ్చి వారిని సన్మానించడం చేస్తున్నాం. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మనదేశంలో ఇతర దేశాల కంటే ముందే కలకత్తాలో కార్మికుల పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్లో 1862లోనే సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత్ దేశంలో మే డే ను పాటించారు. ఆ తర్వాత 1920లో ట్రేడ్ య□నియన్ ఏర్పడడంతో అప్పటి నుంచి కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. దీంతో మే డే పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న □ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. మనదేశంలో అసంఘటిత రంగం పూర్తిగా నిరాదరణకు గురవుతోంది. నిర్మాణ, వ్యవసాయ, గిర కార్మిక రంగాలు పూర్తిగా వెలివేయ వడ్డాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి పాలకులు ముందుకు రావాలి. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయి స్తున్నారు. ఐటి రంగంలో పని చేస్తున్న విద్యావంతులైన యువత శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మ□లంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఇప్పుడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హావి□లిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. అందుకే అనేక సంస్థల్లో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికమైనారు. అంతేకాకుండా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోయింది. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి. పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా, సెవి□ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వసాధారణమైపోయాయి. అందుకే □ప్రైవేట్ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడంలేదు. ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. కానీ మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైనవి శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీక□త ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే.

# నేనసలే మంచి వాడిని కాను

## ఇరాను అణు ఒప్పందానికి రావాల్సిందే
## అప్పటి వరకు శాంతి ఒప్పందం కుదరదు
## మరోమారు హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, నినాదం:** దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఘర్షణను ముగించాలనే ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలంటే తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. అప్పటివరకు ఇరాన్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం కొనసాగు తుందని హెచ్చరించారు బుధవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్.. ఇరాన్ యుద్ధం గురించి మాట్లాడారు. 'బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతోంది. వారు రాజీ పడాలను కుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ స్పష్టం చేశారు . కాగా, శాంతి ఒప్పందానికి అంగీకరించేలా ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది (జ± ఎసజీని బి।నిబతినీనిబ). అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను స□ష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా`ఇరాన్ మధ్య ప్రస్తుతానికి శాంతి చర్చలు జరగడం లేదు. ఇదిలా వుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను మరోసారి తీవ్రంగా బెదిరించారు. నిలిచిపోయిన అణు కార్యక్రమం చర్చలపై ఇరాన్ త్వరగా తేల్చాలని, తెలివిగా వ్యవహరించాలని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో తుపాకితో ఉన్న ఫొటోను పోస్టు చేశారు. దీంతో ఇది నెట్టింట వైరల్ అయింది. యుద్ధం ముగిసిన తరువాతే అణు కార్యక్రమంపై చర్చలని ఇరాన్ తేల్చి చెప్పిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన పోస్ట్‌లో, 'ఇరాన్ తమ పనిని సరిగ్గా చేయ లేకపోతోంది. వారికి అణురహిత ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో తెలియదు. వారు త్వరగా తెలివిగా వ్యవహరించాలి!' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో పాటు, ట్రంప్ తన ఎఐ రూపొందించిన చిత్రాన్ని కూడా పంచుకున్నారు, అందులో ఆయన అసాల్ట్ రైఫిల్‌ను పట్టుకొని ఉండగా, వెనుక పర్వత ప్రాంతంలో బాంబులు పేలుతున్నాయి. ఆ చిత్రంపై 'నో మోర్ మిస్టర్ నైస్ గై` (ఇకపై మంచివాడిగా ఉండను!) అని బ్యానర్ ఉంది. అమెరికా`ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇరాన్ ఓడ రేవులను దిగ్బంధి ◌ంచాలని ట్రంప్ ఆదేశించారని వాల్ స్ట్రీట్ జర్నల్ బుధవారం నివేదించింది. ఈ కథనం ప్రకారం ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశ ఓడరేవులను సుదీర్ఘ కాలం పాటు దిగ్బం ధించడానికి సిద్ధం కావాలని ట్రంప్ జాతీయ భద్రతా అధికారులను ఆదేశించారు. ఇరాన్ చిత్తశుద్ధితో చర్చలు జరపడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. ఇరాన్ తన యురేనియం శుద్ధిని 20 ఏళ్ల పాటు నిలిపివేసేలా, ఆ తర్వాత కఠినమైన ఆంక్షలను అంగీకరించేలా బలవంతం చేయాలని ఆయన ఆశిస్తున్నారని ఆ కథనం తెలిపింది. అమెరికా తమ దేశ నౌకలను స్వాధీనం చేసుకోవడాన్ని ఇరాన్ సముద్రపు దొంగతనంగా అభివ ర్ణించింది. ఈ వివాదంపై ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్‌కు, భద్రతా మండలికి ఇరాన్ రాయబారి అవి ర్ సsT ద్ ఇరవాని అధికారికం గా ఫిర్యాదు చేశారు. అమెరికా చర్యలు అంతర్జాతీయ వాణిజ్యంలో చట్ట విరుద్ధమైనవని ఆయన పేర్కొన్నారు.

# అస్తిత్వ పోరాటం నుంచి ఆత్మరక్షణ వరకు

## కల్వకుంట్ల కవిత సరికొత్త రాజకీయ ప్రయాణం.
## తెలంగాణ రక్షణ సేన: ఆశయమా? అస్తిత్వ పోరాటమా?... తెలంగాణ రాజకీయ యవనికపై 'టి.ఆర్.ఎస్' పునరాగమనం.
## పేరు పాతదే.. గమ్యం కొత్తది: కవిత సారథ్యంలో 'తెలంగాణ రక్షణ సేన'.




తెలంగాణ రాజకీయ యవనికపై ప్రస్తుతం ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. రెండు దశాబ్దాల పాటు తెలంగాణ అస్తిత్వానికి, ఉద్యమ స్ఫూర్తికి నిలువుటద్దంగా నిలిచిన 'టి.ఆర్.ఎస్' (TRS) అనే మూడు అక్షరాలు మళ్లీ సరికొత్త రూపంలో ప్రజల ముందుకు రాబోతున్నాయి. కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ప్రతిపాదించిన రాజకీయ వేదికకు "తెలంగాణ రక్షణ సేన" (TRS) అనే పేరును భారత ఎన్నికల సంఘం ఆమోదించడం కేవలం ఒక సాంకేతిక ప్రక్రియ మాత్రమే కాదు; ఇది తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే సరికొత్త వ్యూహాత్మక అడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామం వెనుక ఉన్న చారిత్రక నేపథ్యం, రాజకీయ అవసరాలు మరియు భవిష్యత్తు పరిణామాలను నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ రాజకీయ చరిత్రలో 2001 ఏప్రిల్ 27 ఒక మైలురాయి. కల్వకుంట్ల చంద్రశేఖర రావు 'తెలంగాణ రాష్ట్ర సమితి'ని స్థాపించి, నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆనాడు టి.ఆర్.ఎస్ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, అదొక భావోద్వేగం. 2014లో స్వరాష్ట్ర కల సాకారమైన తర్వాత, ఆ పార్టీ దశాబ్ద కాలం పాటు తిరుగులేని అధికారంతో రాష్ట్రాన్ని పాలించింది. అయితే, 2022 అక్టోబర్‌లో జాతీయ రాజకీయ కాంక్షతో ఆ పార్టీ తన పేరును 'భారత్ రాష్ట్ర సమితి' (BRS)గా మార్చుకుంది. ఆ సమయంలోనే అనేకమంది విశ్లేషకులు ఒక హెచ్చరిక చేశారు: 'తెలంగాణ' అనే పదాన్ని పేరు నుండి తొలగించడం ద్వారా పార్టీ తన ప్రాంతీయ అస్మితను కోల్పోయే ప్రమాదం ఉందని. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆ ఆందోళనలను నిజం చేస్తూ, బి.ఆర్.ఎస్ అధికారాన్ని కోల్పోవడానికి ఈ 'గుర్తింపు సంక్షోభం' కూడా ఒక కారణమని తేలింది.

ప్రస్తుత తరుణంలో 'తెలంగాణ రక్షణ సేన' ఆవిర్భావం ఈ శూన్యాన్ని పూరించే ప్రయత్నంగా కనిపిస్తోంది. టి.ఆర్.ఎస్ అనే సంక్షిప్త నామం ప్రజల మదిలో ఇంకా సజీవంగా ఉంది. ముఖ్యంగా గ్రామీణ ఓటర్లు, ఉద్యమకారులు ఇప్పటికీ బి.ఆర్.ఎస్ కన్నా టి.ఆర్.ఎస్ అనే పేరుతోనే ఎక్కువ మమేకమవుతుంటారు. ఈ నేపథ్యంలో, కల్వకుంట్ల కవిత నేతృత్వంలో ఈ కొత్త సంస్థ రావడం వెనుక బహుముఖ వ్యూహం ఉంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ వంటి వివాదాలు, రాజకీయ వేధింపులు ఎదుర్కొన్న తరుణంలో, ఆమె తన రాజకీయ అస్తిత్వాన్ని పునరుద్ధరించుకోవడానికి 'తెలంగాణ రక్షణ' అనే నినాదాన్ని ఎంచుకోవడం గమనార్హం. గతంలో తెలంగాణ జాగృతి ద్వారా సాంస్కృతిక ఉద్యమాన్ని నడిపిన అనుభవం ఆమెకు ఉంది. బతుకమ్మను విశ్వవ్యాప్తం చేయడంలో ఆమె చేసిన కృషి గ్రామీణ మహిళల్లో ఆమెకు ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించింది. ఇప్పుడు అదే సాంస్కృతిక బలానికి రాజకీయ 'రక్షణ' కవచాన్ని జోడించడం ద్వారా, కోల్పోయిన వైభవాన్ని తిరిగి పొందాలని ఆమె ఆశిస్తున్నారు.

రాజకీయ గణాంకాలను పరిశీలిస్తే, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ 39.40 శాతం ఓట్లతో 64 స్థానాలు సాధించగా, బి.ఆర్.ఎస్ 37.35 శాతం ఓట్లతో 39 స్థానాలకు పరిమితమైంది. కేవలం రెండు శాతం ఓట్ల వ్యత్యాసం అధికారాన్ని తారుమారు చేసింది. బి.ఆర్.ఎస్ కోల్పోయిన ఆ స్వల్ప ఓటు బ్యాంకు ప్రధానంగా తెలంగాణ సెంటిమెంటును బలంగా నమ్మే వర్గాలదే. ఇప్పుడు తెలంగాణ రక్షణ సేన ఆ ఓట్లను తిరిగి ఆకర్షించగలిగితే, అది రాష్ట్ర రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేస్తుంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, ఒక పార్టీ పేరు మారిన తర్వాత పాత పేరు లేదా సంక్షిప్త నామం ఖాళీగా ఉంటే, దానిని ఇతరులు కోరే అవకాశం ఉంటుంది. ఈ చట్టపరమైన వెసులుబాటును కవిత వర్గం చాకచక్యంగా వాడుకుంది. భారత ఎన్నికల సంఘం ఆర్టికల్ 324 ప్రకారం రాజకీయ పార్టీల నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తుంది. "తెలంగాణ రాష్ట్ర సమితి" అనే పేరు రికార్డుల్లో లేకపోవడంతో, "తెలంగాణ రక్షణ సేన"కు అదే సంక్షిప్త నామం రావడం సాంకేతికంగా సాధ్యమైంది.

అయితే, ఈ మార్పు బి.ఆర్.ఎస్ పార్టీకి ఒక సవాలుగా పరిణమించే అవకాశం ఉంది. ఒకే కుటుంబానికి చెందిన నాయకులు రెండు వేర్వేరు పార్టీలను (ఒకటి బి.ఆర్.ఎస్, మరొకటి ప్రతిపాదిత టి.ఆర్.ఎస్) నడిపితే, అది ఓటర్లలో గందరగోళానికి దారితీస్తుందా లేక రెండు శక్తులుగా విడిపోయి ప్రత్యర్థులను దెబ్బతీస్తాయా అన్నది చర్చనీయాంశం. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ, ఆరు గ్యారెంటీల అమలులో తలమునకలై ఉండగా, బి.ఆర్.ఎస్ తన ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతోంది. మరోవైపు బిజెపి హిందుత్వ మరియు జాతీయవాదంతో తన బలాన్ని పెంచుకుంటోంది. ఈ త్రిముఖ పోటీలో 'తెలంగాణ రక్షణ' అనే ప్రాంతీయ నినాదం మళ్లీ ఒక బలమైన ప్రత్యామ్నాయంగా ఎదిగే అవకాశం ఉంది. ముఖ్యంగా కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాలు, విభజన హామీల అమలులో జాప్యం వంటి అంశాలు ప్రజల్లో మళ్లీ ప్రాంతీయ అస్మితను రగిలిస్తున్నాయి.

కేవలం పేరు మార్పుతోనే విజయం సాధ్యం కాదు. 2001 నాటి పరిస్థితులకు, 2026 నాటి రాజకీయాలకు ఎంతో వ్యత్యాసం ఉంది. నాడు 'రాష్ట్ర సాధన' ఏకైక లక్ష్యం. నేడు 'రాష్ట్ర అభివృద్ధి మరియు హక్కుల పరిరక్షణ' ప్రధానాంశం. తెలంగాణ రక్షణ సేన తన సిద్ధాంతాన్ని కేవలం సెంటిమెంటుకే పరిమితం చేయకుండా, నిరుద్యోగిత, వ్యవసాయ సంక్షోభం, మరియు పారదర్శక పాలన వంటి సమకాలీన అంశాలపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాల్సి ఉంటుంది. కవిత నాయకత్వం ఈ కొత్త వేదిక ద్వారా యువతను, మేధావులను ఏ విధంగా తనవైపు తిప్పుకుంటుందనే దానిపైనే ఈ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఉద్యమ కాలం నాటి సామాజిక సమీకరణాలను తిరిగి నిర్మించడం అంత సులభం కాదు, కానీ టి.ఆర్.ఎస్ అనే బ్రాండ్ ఇమేజ్ ఈ ప్రక్రియకు గట్టి పునాది వేయగలదు.

ముగింపుగా చూస్తే, "తెలంగాణ రక్షణ సేన" ఆవిర్భావం అనేది తెలంగాణ రాజకీయాల్లో ఒక చారిత్రక ఆవశ్యకతగా మారుతుందా లేక ఒక తాత్కాలిక రాజకీయ ఎత్తుగడగా మిగిలిపోతుందా అనేది కాలమే నిర్ణయించాలి. కానీ, 'తెలంగాణ' అనే పదం చుట్టూ తిరిగే రాజకీయాలు ఈ రాష్ట్రంలో ఎప్పుడూ సజీవంగానే ఉంటాయని ఈ పరిణామం మరోసారి రుజువు చేసింది. అస్తిత్వ పోరాటం నుంచి అధికార స్థాపన వరకు ప్రయాణించిన టి.ఆర్.ఎస్ అనే అక్షరాలు, ఇప్పుడు 'రక్షణ' అనే బాధ్యతను భుజాన వేసుకుని కొత్త పంథాలో పయనించడానికి సిద్ధమవుతున్నాయి. ఇది బి.ఆర్.ఎస్ పునరుజ్జీవనానికి దారితీస్తుందా లేక ఒక కొత్త రాజకీయ ధృవంగా అవతరిస్తుందా అన్నది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు ఇతర రాజకీయ పరిణామాల ద్వారా స్పష్టమవుతుంది. తెలంగాణ మట్టి వాసన, ప్రాంతీయ ఆత్మగౌరవం పునాదిగా పుట్టుకొచ్చే ఏ శక్తినైనా ఇక్కడి ప్రజలు ఆదరిస్తారనే నమ్మకమే ఈ కొత్త ప్రయత్నానికి వెన్నుముక. రాబోయే రోజుల్లో కవిత రాజకీయ వ్యూహాలు మరియు ఈ కొత్త టి.ఆర్.ఎస్ వేసే అడుగులు తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తికరమైన రాజకీయ సమీకరణాలకు వేదిక కానున్నాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

# ఆత్మవిశ్వాసం ఆవిరైందా?

## అధికార పీఠంపై రేవంత్ రెడ్డికి పట్టు సడలుతోందా?

తెలంగాణ రాజకీయ యవనికపై అనూహ్య పరిణామాల మధ్య ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన రేవంత్ రెడ్డి, తన పదవీ కాలంపై స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనానికి దారితీశాయి. ఒకవైపు 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని బహిరంగ సభల్లో ధీమా వ్యక్తం చేస్తున్న రేవంత్, మరోవైపు ప్రైవేట్ వేదికలపై అందుకు భిన్నంగా మాట్లాడుతుండటం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇటీవల ఒక ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, "నేను 2028 డిసెంబర్ వరకు మొదటి విడత ముఖ్యమంత్రిగా ఉంటాను.. ఈ లోపే మీరు మరిన్ని ఆసుపత్రులు నిర్మించి నన్ను పిలవాలి" అని పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. బహిరంగంగా పదేళ్ల పాలన గురించి మాట్లాడే రేవంత్, ఇలా 'మొదటి విడత' అంటూ గడువు విధించుకోవడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటనే ప్రశ్న ఉదయిస్తోంది. ఇది కేవలం మాట వరుసకు అన్నదా లేక తన రాజకీయ భవిష్యత్తుపై ఆయనకు కలిగిన ముందస్తు అవగాహనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి తన పదవీ కాలంపై ఇటువంటి పరిమిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

### మరుతున్న ప్రజా నాడి

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోందనే వాదనలు గత కొంతకాలంగా బలంగా వినిపిస్తున్నాయి. ఏప్రిల్ 2026 నాటి నివేదికల ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీలో జరుగుతున్న జాప్యం, విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వంటి అంశాలు సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పాఠశాల స్థాయి ఎన్నికల్లో కూడా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఉదహరిస్తూ విద్యార్థులు మాట్లాడుకుంటున్నారంటే, ప్రభుత్వ విశ్వసనీయత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నప్పటికీ, ప్రస్తుత పాలనలో ప్రజల అసహనం మరింత పదునెక్కిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే ఇన్ని విమర్శలు మూటగట్టుకోవడం రేవంత్ రెడ్డికి ఆందోళన కలిగించే విషయమే. బహుశా ఈ ప్రతికూల పవనాల వల్లే, మళ్ళీ అధికారంలోకి రావడం కష్టమనే సంకేతాలను ఆయన తన మాటల ద్వారా పరోక్షంగా ఇస్తున్నారా అనే అనుమానాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

### పేదల ఆరోగ్యానికి శాపమా?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి కంటే ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల ప్రారంభోత్సవాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గాంధీ, నిమ్స్ లేదా జిల్లాల్లోని ప్రభుత్వ వైద్యాలయాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సింది పోయి, బడా కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించడం గమనార్హం. ఒక ముఖ్యమంత్రిగా ప్రైవేట్ ఆసుపత్రులలో పేదలకు కనీసం కొంత శాతమైనా రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేయాల్సింది పోయి, వారు వందలాది శాఖలు విస్తరించాలని కోరుకోవడం బాధ్యతారాహిత్యమని కొందరు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో సామాన్యులకు వైద్యం అందని ద్రాక్షగా మారుతున్న తరుణంలో, ప్రభుత్వ పెద్దలు ప్రైవేట్ శక్తులకు మద్దతుగా నిలవడం నైతికంగా ఏమాత్రం సమర్థనీయం కాదు. ఈ కార్పొరేట్ అనుకూల విధానం వల్ల భవిష్యత్తులో సామాన్య ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి క్రమంగా దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ప్రజల రక్తం పిండే సంస్థల కంటే ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వ యంత్రాంగంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### రాజకీయ అనిశ్చితి.. ప్రజా తీర్పు

మొత్తానికి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఆయనలో ఉన్న నైతిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఢిల్లీ స్థాయిలో హైకమాండ్‌ను ప్రసన్నం చేసుకోవడంలో సఫలమైనప్పటికీ, స్థానికంగా ప్రజల నమ్మకాన్ని గెలవడంలో ఆయన వెనుకబడ్డారని విశ్లేషణలు చెప్తున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే మీడియా కథనాలను లేదా ప్రజా ఉద్యమాలను బేఖాతరు చేయమని తన అనుచరులకు సూచించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన చర్య. అధికారం అనేది శాశ్వతం కాదని, అది కేవలం ప్రజలు ఇచ్చిన ఒక గొప్ప అవకాశమని గుర్తించకపోతే రాజకీయ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. కేవలం ప్రైవేట్ సంస్థల ప్రయోజనాల కోసం పనిచేస్తూ, ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తే.. 2028లో ప్రజలు ఇచ్చే తీర్పు రేవంత్ రెడ్డి ఊహించిన దానికంటే అత్యంత పదునుగా ఉండవచ్చు.

**ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**

# ఏపీ పది ఫలితాలు విడుదల

## 85.25 శాతం ఉత్తీర్ణత నమోదు
## 87.90 శాతం ఉత్తీర్ణతతో బాలిలు టాప్
## 96.07శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ఫస్ట్
## ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్

అమరావతి : ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఫలితాలను ప్రకటించారు. టెన్త్ ఫలితాల్లో 85.25 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 81.14 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే ఈసారి మెరుగైన ఫలితాలు వచ్చాయి. టెన్త్ ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉన్నారు. బాలికలు 87.90 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 82.68 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. 72.8 నుంచి 78.39కి ఉత్తీర్ణత శాతం పెరిగింది. వాట్సాప్ 'మన మిత్ర' సేవ ద్వారా 9552300009కు మెజేజ్ పంపి ఫలితాలను తెలుసుకోవచ్చు. టెన్త్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు. 'వి□ క□షి, అంకితభావం ఫలించాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దు. ఇది ఒక పరీక్ష మాత్రమే. మళ్లీ ధైర్యంగా ప్రయత్నించండి. వి□ భవిష్యత్తు వి□ చేతుల్లోనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అభివ□ద్ధికి పూర్తి మద్దతు ఇస్తుంది' అని లోకేశ్ పేర్కొన్నారు.మొదటి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా ` 96.07శాతం ఉత్తీర్ణత సాధించగా, రెండో స్థానంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ 95.85శాతం ఉత్తీర్ణత సాధించింది. మ□డో స్థానంలో విజయనగరం ` 91.08శాతం, చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ` 57.12శాతం ఉత్తీర్ణత సాధించాయి. జిల్లాల వారీగా ఉత్తీర్ణత వివరాలు ఇలావున్నాయి. కర్నూలు జిల్లా ` 71.08,విశాఖపట్నం ` 89.51,గుంటూరు ` 88.89,తూర్పు గోదావరి ` 88.49, క□ష్ణా జిల్లా` 88.06, ఎన్టీఆర్ జిల్లా `87.91,నెల్లూరు ` 87.37,అనంతపురం ` 77.17, చిత్తూరు` 76.69 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మొత్తం హాజరైన విద్యార్థులు ` 6,18,131కాగా, ఉత్తీర్ణులైన విద్యార్థులు ` 5,26,954 పాసయ్యారు. రీకౌంటింగ్ / రీ`వెరిఫికేషన్: ఫలితాలపై అసంత□ప్తి ఉన్న విద్యార్థులు మే 1 నుంచి మే 7వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500, రీ`వెరిఫికేషన్‌కు రూ.1,000 ఫీజు చెల్లించాలి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని వారి కోసం మే 25 నుంచి జూన్ 4 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. అపరాధ రుసుము లేకుండా మే 9 వరకు, రూ.50 అపరాధ రుసుముతో మే 10 నుంచి మే 25 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. స్జబెక్టు వారీగా మార్కుల మెమోలు నాలుగు రోజుల్లో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

### సత్తా చాటిన బిసి గురుకులాలు

**96.02 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు**

ఆంధ్రప్రదేశ్ పదో తరగతి ఫలితాల్లో ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నాయి. ఈసారి 96.02 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచాయి. ప్రభుత్వ పరిధిలో విద్యార్థుల సంఖ్యాపరంగా ఉన్న గురుకులాల్లో ఎంజేపీ సంస్థలు అగ్రస్థానంలో నిలవడం విశేషం. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా, నరవాడ ఎంజేపీ పాఠశాలకు చెందిన విద్యార్థులు 596, 593 మార్కులు సాధించి విశిష్ట ఫలితాలు నమోదు చేశారు. మొత్తం 100 పాఠశాలల్లో 30 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం ఈ సంస్థల విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించింది. ఈ అద్భుత విజయంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది క□షి ఫలితంగానే ఈ మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. బీసీ విద్యార్థుల విద్యోన్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలిస్తున్నాయని అన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న ప్రోత్సాహక చర్యల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని, బీసీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల తరపున వారికి క□తజ్ఞతలు తెలియజేశారు. ఎంజేపీ బీసీ గురుకులాల ఈ విజయంతో ప్రభుత్వ విద్యా సంస్థలపై విశ్వాసం మరింత పెరిగిందన్నారు మంత్రి సవిత.. కాగా, ఈ ఏడాది 6,18,131 మంది టెన్త్ పరీక్షలు రాయగా.. 5,26,9654 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.. అంటే 85.25 శాతం ఉత్తీర్ణత సాధించారు.. బాలురు 82.68 శాతం పాస్ అయితే.. బాలికలు 87.9 శాతం పాస్ అయ్యి మరోసారి సత్తా చాటారు.. ఇక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు మే 25 నుంచి ప్రారంభమై జూన్ 4 వరకు కొనసాగనున్నాయి. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు మరో అవకాశం లభిస్తుంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మే 1 నుంచి మే 9 వరకు పరీక్ష ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. నిర్దిష్ట గడువులోపు ఫీజు చెల్లించడం తప్పనిసరి అని అధికారులు సూచించారు. ఇక, ఫలితాలపై సందేహాలు ఉన్న విద్యార్థులకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం కూడా అవకాశం కల్పించారు. మే 1 నుంచి మే 7 వరకు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సరైన ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలని అధికారులు సూచిస్తున్నారు.

# సిటీ యూనియన్ బ్యాంక్ నూతన సారథ్యం

## 15 ఏళ్ల ప్రస్థానం.. భవిష్యత్తు ప్రణాళికలు

## నూతన సీఈఓగా బాధ్యతలు చేపట్టనున్న విజయ్ ఆనంద్

**హైదరాబాద్, ఏప్రిల్ 30 (నినాదం):** సిటీ యూనియన్ బ్యాంక్ (సి.యు.బి) మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతల్లో కీలక మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్ 15 ఏళ్ల పాటు బ్యాంక్ కార్యనిర్వాహక నాయకత్వంలో విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని, ఏప్రిల్ 30, 2026న పదవీ విరమణ చేశారు. ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం ఈ పదవికి 15 ఏళ్లు గరిష్ట కాలపరిమితి కావడంతో, ఈ మార్పు ముందుగా అనుకున్న ప్రకారం సహజంగానే జరుగుతోంది. ఈ సందర్భంగా గత 15 ఏళ్లలో భాగస్వాములందరూ అందించిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మే 1, 2026 నుండి విజయ్ ఆనంద్ బ్యాంక్ నూతన మేనేజింగ్ డైరెక్టర్, సి.ఇ.ఓ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్, బార్క్లేస్ ,ఆర్.బి.ఎల్ వంటి ప్రముఖ బ్యాంకింగ్ సంస్థల్లో దాదాపు మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఆయనకు ఉంది. గత రెండేళ్లుగా సిటీ యూనియన్ బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవం వల్ల బ్యాంక్ సంస్కృతి, కస్టమర్లు కార్యకలాపాలపై



ఆయనకు పూర్తి అవగాహన ఉంది. ఇది నాయకత్వ మార్పు ఎంతో సులభంగా స్థిరంగా సాగడానికి దోహదపడు తుందని బ్యాంక్ తెలిపింది. 2011 నుండి 2026 మధ్య కాలంలో బ్యాంక్ అద్భుతమైన వృద్ధిని సాధించింది. డిపాజిట్లు 12,914 కోట్ల నుండి 78, 308 కోట్లకు పెరగ్గా, మొత్తం వ్యాపారం ?22,169 కోట్ల నుండి ?1,44,183 కోట్లకు చేరుకుంది. నికర లాభం కూడా ?215 కోట్ల నుండి ?1,327 కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో బ్యాంక్ తన శాఖల సంఖ్యను 246 నుండి 1,000 మార్కుకు చేర్చింది. డీమోనిటైజేషన్, జి.ఎస్.టి అమలు కోవిడ్–19 వంటి ఆర్థిక సవాళ్లు ఎదురైనప్పటికీ, క్రమశిక్షణతో కూడిన వృద్ధిని బ్యాంక్ కనబరిచింది. భవిష్యత్తులో కూడా బ్యాంక్ తన పాత వ్యూహాలనే కొనసాగిస్తూ స్థిరమైన వృద్ధిపై దృష్టి సారిస్తుందని బ్యాంక్ తెలిపింది. ఎం.ఎస్.ఎం.ఇ రంగంపై 55–60% మేర ప్రధాన దృష్టి సారిస్తూ, బంగారు రుణాల వాటా 30% గా ఉండేలా చూస్తుందనీ, రిటైల్ రుణాలు కేవలం 7–8% కి పరిమితం చేస్తూ, వాటిని ప్రధానంగా పాత కస్టమర్లకే అందిస్తుందని వివరించింది. సురక్షితం కాని రుణాలకు దూరంగా ఉంటూ, పటిష్టమైన రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలను బ్యాంక్ పాటిస్తుందనీ, టెక్నాలజీ పరంగా మరో 45–60 రోజుల్లో నూతన డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫామ్‌ను అందుబాటులోకి తీసుకురావాలని బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుందని తెలియజేసింది. సైబర్ సెక్యూరిటీ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తూ, ఏటా 60 నుండి 75 కొత్త శాఖల విస్తరణతో 14% నుండి 17% వార్షిక వృద్ధిని సాధించాలని బ్యాంక్ భావిస్తున్నట్లుగా సిటీ యూనియన్ బ్యాంక్ ప్రకటించింది.

CUB

# రిలయన్స్ రిటైల్ చేతికి ప్రియాంక చోప్రా బ్యూటీ బ్రాండ్





**హైదరాబాద్, ఏప్రిల్ 30 (నినాదం):** రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ తన బ్యూటీ, పర్సనల్ కేర్ విభాగంపై మరింత దృష్టి సారించింది. ఇషా అంబానీ నేతృత్వంలోని ఈ సంస్థ ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న బ్రాండ్లను తమ పోర్ట్‌ఫోలియోలోకి చేర్చుకోవడం ద్వారా మార్కెట్లో పట్టు సాధించాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే నటి ప్రియాంక చోప్రాకు చెందిన హెయిర్‌కేర్ బ్రాండ్ అనోమలీని కొనుగోలు చేసినట్లు తాజాగా ప్రకటించింది. ఈ ఒప్పందంలో భాగంగా అనోమలీ బ్రాండ్‌కు సంబంధించిన ట్రేడ్‌మార్క్‌లు, ఆస్తులు, డిజిటల్ ప్రాపర్టీలన్నీ రిలయన్స్ రిటైల్ సొంతమయ్యాయి. 2021లో ప్రియాంక చోప్రా ఈ బ్రాండ్‌ను ఏర్పాటు చేశారు. తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులను అందించడంపై దృష్టి పెడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ కలిగి ఉంది. ఈ బ్రాండ్‌ను కొనుగోలు చేయడం ద్వారా రిలయన్స్ తనకున్న భారీ స్టోర్ల నెట్‌వర్క్ ద్వారా భారత్ సహా అంతర్జాతీయ మార్కెట్లలో మరింతగా విస్తరించనుంది. బ్రాండ్‌ను రిలయన్స్ కొనుగోలు చేసినప్పటికీ ప్రియాంక చోప్రా క్రియేటివ్ డైరెక్టర్‌గా కొనసాగుతారు.

# నష్టాల్లో ముగిసిన సూచీలు..

## మళ్లీ 24వేల దిగువకు నిఫ్టీ

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో ముగిశాయి. ఇరాన్ ఓడరేవులపై దీర్ఘకాలం పాటు దిగ్బంధనం కొనసాగించేందుకు అమెరికా అధ్యక్షుడు నిర్ణయించడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర ఓ దశలో ఏకంగా 120 డాలర్లు దాటింది. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, రూపాయి విలువ పతనం మన సూచీలపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ ఓ దశలో వెయ్యి పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 24 వేల దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.5 లక్షల కోట్లు పతనమై రూ.469 లక్షల కోట్ల నుంచి రూ.464 లక్షల కోట్లకు క్షీణించింది.



అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 77,014.21 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,496.36) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,258.86 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 582.86 పాయింట్ల నష్టంతో 76,913.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 180.10 పాయింట్ల నష్టంతో 23,997.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం ఓ దశలో 95 మార్కు దాటి 94.90కి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్ స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి. సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 110 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 4,634 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

కారణాలు
పోర్టుల దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ వార్నింగ్
క్రూడాయిల్ ధరలు భారీగా పెరగడం దాటడం
రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరడం
అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు
ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగడం

### శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి ఆశీస్సులు ఉంటే

# విజయాలు మన వెన్నంటే

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, ఏప్రిల్ 30 (నినాదం) :** శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆశీస్సులు ఉంటే విజయాలు మన వెన్నంటే ఉంటాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామంలో గురువారం జరిగిన శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి జాతర మహోత్సవం పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ స్వామివారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని వేసుకున్నట్లు తెలిపారు. మన ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ చల్ల పద్మ లింగం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్‌లో టాసిన్ పిజ్జా

# రెండో ఔట్‌లెట్ ప్రారంభం



**హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 30 (నినాదం):** ప్రముఖ గోర్మే పిజ్జా బ్రాండ్ టాసిన్ పిజ్జా, హైదరాబాద్‌లోని మణికొండలో తన రెండో ఔట్‌లెట్‌ను ప్రారంభించింది. గచ్చిబౌలిలో తొలి ఔట్‌లెట్ విజయంతో, నగరంలో బ్రాండ్ విస్తరణకు మరో మైలురాయిగా నిలిచింది. దేశవ్యాప్తంగా మొత్తం ఔట్‌లెట్లు 26కు చేరుకున్నాయి.టాసిన్ పిజ్జా తన ప్రత్యేక రుచుల పిజ్జాలు, రిచ్ టాపింగ్స్, మరియు కంఫర్ట్ ఫుడ్‌తో ప్రసిద్ధి



పొందింది. మెనూలో వెజ్, నాన్‌వెజ్ పిజ్జాలు, గార్లిక్ బ్రెడ్, పాస్తా, మరియు పలు రకాల డిప్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మణికొండ ఔట్‌లెట్ ఆకర్షణీ యమైన వాతావరణం, సౌకర్యవంతమైన సీటింగ్‌తో కుటుంబాలు, యువత మరియు గ్రూప్ డైనింగ్‌కు అనుకూలంగా రూపొందించబడింది. సంస్థ వ్యవస్థాపకుడు రోహిత్ నారంగ్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో వినియోగదారుల స్పందన చాలా ఉత్సాహంగా ఉందని, మరింత విస్తరణకు ఇది ప్రేరణగా ఉందని తెలిపారు.



# ఫ్రీజ్‌వాటర్ తాగే వారికి అలర్ట్..!

## ఏం జరుగుతుందంటే?



అవని

వేసవి ఉష్ణోగ్రత రోజురోజుకు పెరుగుతోంది. ఈ సమయంలో ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి. వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తుతాయి కాబట్టి, శరీరంలో నీటి శాతాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. చాలా మంది ఈ సమయంలో శరీరంలో నీటి శాతాన్ని కాపాడుకోవడానికి, శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి ఫ్రిజ్‌లో ఉంచిన నీటిని ఎక్కువగా తాగుతుంటారు. కానీ వేసవిలో ప్రతిరోజూ ఫ్రిజ్ నుంచి తీసిన చల్లటి నీటిని తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. వేసవి వేడిలో ఫ్రిజ్ నీటిని తాగడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయో ఇక్కడ తెలుసుకుందాం..

**వేసవిలో చల్లని నీటిని తాగడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?**

**జీర్ణవ్యవస్థపై ప్రభావం**

వేడి వాతావరణంలో బయటి నుంచి వచ్చిన వెంటనే శరీరం అధిక ఉష్ణోగ్రతలో ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో చల్లటి నీరు తాగడం శరీరానికి షాక్‌ను కలిగిస్తుంది. ఇది శరీరం సహజ ప్రక్రియలను ప్రభావితం చేస్తుంది. జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. బయటి నుండి వచ్చే చల్లదనాన్ని సాధారణ ఉష్ణోగ్రతకు తీసుకురావడానికి శరీరం అదనంగా కష్టపడాల్సి వస్తుంది. దీనివల్ల గ్యాస్, అజీర్ణం, కడుపు నొప్పి వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఇది కాకుండా గొంతు నొప్పి, చలి, తలనొప్పి వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి.

**హృదయ స్పందన రేటు తగ్గుదల**

వేసవిలో రిఫ్రిజిరేటర్‌లోని నీటిని అధికంగా తాగడం వల్ల హృదయ స్పందన రేటు తగ్గుతుంది. చల్లటి నీరు నేరుగా వేగస్ నాడిపై ప్రభావం చూపి, హృదయ స్పందన రేటును నెమ్మదింపజేస్తుంది.

**తలనొప్పి**

ఎండలో లేదా తీవ్రమైన వేడిలో ఉండి నేరుగా చల్లటి లేదా ఐస్ నీటిని తాగితే తలనొప్పి రావచ్చు. చల్లటి నీరు తాగడం వల్ల వెన్నెముకలోని నరాలు చల్లబడతాయి. ఇది మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీనివల్ల తలనొప్పి రావచ్చు.

**జలుబు -- దగ్గు**

శరీర ఉష్ణోగ్రత బయటి ఉష్ణోగ్రత కంటే ఎక్కువగా ఉన్నప్పుడు రిఫ్రిజిరేటర్‌లోని చల్లటి నీటిని తాగితే



శరీరం ప్రతిస్పందిస్తుంది. దీనివల్ల జలుబు, జ్వరం రావచ్చు. అందువల్ల రిఫ్రిజిరేటర్‌లోని నీటిని తాగడం ఆరోగ్యానికి హానికరం.

**బరువు పెరుగుదల**

త్వరగా బరువు తగ్గాలనుకుంటే ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన నీటిని తాగడం మానుకోవాలి. ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన నీటిని తాగడం వల్ల శరీరంలోని కొవ్వు గడ్డకట్టి, బరువు తగ్గడానికి ఆటంకం కలుగుతుంది.



# డయాబెటిస్ పేషెంట్లకు దివ్యౌషధం..!

## మహిళల హెల్త్ ప్రాబ్లమ్స్‌కూ చెక్ పెట్టే సీక్రెట్



**సాధారణంగా మనం అరటి చెట్టు అనగానే కేవలం అరటి పండ్లు, ఆకులు లేదా కాండం గురించి మాత్రమే ఆలోచిస్తాం. కానీ ఈ చెట్టు నుండి లభించే పువ్వు ఆరోగ్యపరంగా ఒక అద్భుత నిధి అని మీకు తెలుసా? అరటి పువ్వులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలతో పాటు విటమిన్లు A, C, E పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా శరీరానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్లు, ఫ్లావనాయిడ్లు కూడా ఇందులో మెండుగా లభిస్తాయి. ముఖ్యంగా మధుమేహంతో బాధపడే వారికి ఇది ఒక వరమని చెప్పుకోవచ్చు. మరి అరటి పువ్వును మన ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలేంటో ఇప్పుడు వివరంగా చూద్దాం.**

**మహిళల ఆరోగ్యానికి**

నేటి కాలంలో చాలామంది మహిళలు హార్మోన్ల అసమతుల్యతతో ఇబ్బంది పడుతున్నారు. అరటి పువ్వు రాజుణ, మెనోర్రాగియా (అధిక రక్తస్రావం), మరియు పీరియడ్స్ సమయంలో వచ్చే తీవ్రమైన నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది సహజంగా హార్మోన్లను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అలాగే ఇందులో ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనతను నివారించి, హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది. తద్వారా శరీరానికి తగినంత శక్తిని అందించి అలసటను తగ్గిస్తుంది.

**మెరుగైన జీర్ణక్రియ**

అరటి పువ్వులో ఉండే డైటరీ ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరచడమే కాకుండా మలబద్ధకం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను దూరం చేస్తుంది. ఇక గుండె ఆరోగ్యం విషయానికి వస్తే, ఇందులో ఉండే ఫ్లావనాయిడ్లు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది రక్తపోటును (బీపీ) అదుపులో ఉంచుతూ గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి.

**ఇన్ఫెక్షన్ల నివారణ**

అరటి పువ్వులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంలో వాపులను తగ్గించడమే కాకుండా బ్యాక్టీరియా, వైరస్‌ల నుండి రక్షణ కల్పిస్తాయి. ఇందులోని మెగ్నీషియం మరియు విటమిన్ బీ మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచడానికి తోడ్పడుతుంది. అందుకే కేవలం రుచి కోసమే కాకుండా, సంపూర్ణ ఆరోగ్యం కోసం వారానికి ఒక్కసారైనా అరటి పువ్వును ఆహారంలో చేర్చుకోవడం ఎంతో మేలు.



# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి నీడ కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, ఏప్రిల్ 30 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం ఇల్లు లేకుండా ఉండకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. గురువారం కోరుట్ల నియోజక వర్గంలో పరిధిలోని కోరుట్ల పట్టణ భీముని దుబ్బ, మల్లాపూర్ మండలం చిట్టాపూర్, ముత్యంపేట తదితర గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకున్న లబ్ధిదారులు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు గృహప్రవేశం చేసిన దంపతులకు నూతన వస్త్రాలను బహుకరించారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల రోజు పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణాలు ఏ విధంగా చేపడితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బు జమ



అవుతాయని తెలిపారు. ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సంపతి శంకరమ్మ ఆశాలు గోరుముంతల ప్రవీణ్, కౌన్సిలర్ తోట గంగాధర్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు



మహిపాల్ రెడ్డి, చల్ల లింగం, వాకిటి భూమారెడ్డి, అల్లూరి శ్రీనివాసరెడ్డి, చిట్టాపూర్ ఉప సర్పంచ్ బాలసాని ప్రణయ్ గౌడ్, కొత్త పెల్లి రాజారెడ్డి, రాజేందర్ , ఇట్టడి శంకర్, ప్రణయ్, తెడ్డు విజయ్, పాశం నవ్య, పబ్బతి రాజేష్, ఎల్లాల రాజేష్, చింతామణి, గడ్డం లింగారెడ్డి, ఏలేటి వెంకటరెడ్డి, శ్రవణ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకగా సాగుతున్న చేర్యాల తాసిల్దార్ కార్యాలయం పనులు

సరియైన టైంకు రాని అధికార సిబ్బంది
ప్రజలు పనుల కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు



**చేర్యాల, ఏప్రిల్ 30 (నినాదం) :** చేర్యాల మండలం తాసిల్దార్ కార్యాలయం నందు సమయం 11 దాటిన గానీ ఏ అధికారి కార్యాలయం నందు కనబడుట లేదు కొన్ని గదిలో తాళాలతో దర్శనమిస్తున్నాయి డెత్ సర్టిఫికేట్ , ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, రెసిడెన్షియల్ సర్టిఫికేట్, నెలలు తరబడి తిరిగిన సర్టిఫికేట్ ఐతలేవు సార్ లేదు మీటింగ్ అయిందు నెలరోజులకు అయితది సంతకం కాలే ఈ మాటలు విని వినీ ప్రజలు నెలలు తరబడి తిరిగి తిరిగి విసుకు చెంది పోతున్నారు ఇచ్చిన ఫైలు చూసేసరికి ఇచ్చింది ఇచ్చినట్లే ఉండే సరికి అధికారుల తీరి ఇదేనా అని ప్రజలు వెనుతిరిగి వెళ్తున్నారు కొన్ని సందర్భాల్లో ఫైలు దొరకడానికి నెల రెండు నెలలు పడుతుంది అని ప్రజలు అసహనానికి గురవుతున్నారు ఒక అధికారి మీద కాకుండా ఇంకో అధికారి దగ్గర మీ ఫైలు ఉండొచ్చు చెప్పుకుంటూ కాలం గడుపు తున్నారు గ్రామాల నుండి అన్ని పనులు వదిలిపెట్టుకొని వచ్చిన వారికి తీరా ఎట్లా ఉన్న ఫైలు అట్లే ఉండేసరికి వారి బాధన వెలి బుచ్చుకుంటూ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉన్నారు ఎమ్మార్వో ను అడిగితే నా దగ్గర ఎలాంటి ఫైలు పెండింగ్లో లేదు అధికారులను అడగండి అని అంటున్నారు ఏదేమైనా పై అధికారులు దృష్టి పెట్టి ఆఫీసుల్లో పనులు తొందరగా అయ్యే తట్టు చేసి సర్టిఫికెట్లు అవసరాలకు అందేటట్లుచేయాలనీ ప్రజలు కోరుకుంటున్నారు

# షాఫ్ట్ అకాడమీ అఫిలియేషన్ రద్దు చేయాలి



సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు విసికె, టిపివైఎఫ్ వినతి పత్రం

**కూకట్‌పల్లి, ఏప్రిల్30 (నినాదం) :** కూకట్‌పల్లిలో విద్యార్థులను మోసం చేస్తున్న 'షాఫ్ట్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ ఌ ఫైన్ ఆర్ట్స్' సంస్థకు ఇచ్చిన అఫిలియేషన్ (పర్మిషన్)ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విముక్త చిరుతల కచ్చి పార్టీ, తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ నేతలు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేశారు. విసికె రాష్ట్ర అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్, టిపివైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. సతీష్ కుమార్ సం యుక్తంగా రిజిస్ట్రార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "షాఫ్ట్ అకాడమీ యాజమాన్యం విద్యార్థుల నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేసి, సంవత్సరాలు గడుస్తున్నా పరీక్షలు నిర్వహించకుండా, ఫలితాలు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది. ప్రశ్నించిన విద్యార్థులపై ఎండీ పుష్పారెడ్డి కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు దిగుతున్నారన్నారు. ఇలాంటి మోసపూరిత సంస్థకు యూనివర్సిటీ అఫిలియేషన్ కొనసాగించడం సరికాదు" అని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా షాఫ్ట్ అకాడమీకి ఇచ్చిన గుర్తింపును వెంటనే రద్దు చేసి, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, ఫీజులు రీఫండ్ ఇప్పించాలని వారు యూనివర్సిటీని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనివర్సి టీ ఎదుట విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. రిజిస్ట్రార్ వినతి పత్రాన్ని స్వీకరించి, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నేతలు తెలిపారు.

# అంగన్వాడిలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా వేడుకలు



**కీసర, ఏప్రిల్ 30, (నినాదం) :** కీసర మండలం, కీసర సెక్టార్ పరిధిలో సెక్టార్ లెవెల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు అభివృద్ధి అధికారి డి. డబ్ల్యు. ఓ శారద మేడం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆటలు, పాటలు, కథల ద్వారా సమగ్ర విద్యను అందిస్తున్నామని తెలిపారు. పిల్లల్లో సామాజిక భావోద్వేగ అభివృద్ధి, పూర్వ గణితం ద్వారా మేధో వికాసం, ఆటపాటల ద్వారా శారీరక అభివృద్ధి, కథల ద్వారా భాషా నైపుణ్యం, అక్షరాస్యత, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా రసాస్వాదన పెంపొందుతాయని వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాల్లోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని, పిల్లల అభివృద్ధి దశలు సరైన వయసులోనే పూర్తవ్వాలంటే పోషకాహారం అత్యంత అవసరమని ఆమె అన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, పెద్దలు అందరూ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల ఎదుగుదల కీలకమని, ఆ దశలో ఆట, పాట, మాట, కథల ద్వారా విద్యాబోధన జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాల సేవలను వినియోగించుకుని తమ పిల్లలను అక్కడికి పంపించాలని కోరారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు ఆటలు, పాటలు, నృత్యాలు, కథలతో ఆకట్టుకున్నారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించగా, ఆరు నెలలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం కూడా చేపట్టారు. కీసర సెక్టార్ సూపర్వైజర్లు సక్కుబాయి, అంజమ్మతో పాటు టీచర్లు దుర్గా, సరిత, హంస, రమా, సృజన, లావణ్య, శిల్పా, భాగ్య పాల్గొన్నారు. కీసర పరిధిలోని తల్లులు, చిన్నారులు, కిశోర్ బాలికలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పాముకాటుతో వ్యక్తి మృతి

**కొడంగల్, ఏప్రిల్ 30(నినాదం) :** వ్యవసాయ పొలానికి వెళ్లిన రైతు పాము కాటు తో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. బొంరాస్ పేట్ మండలంలోని నాందార్ పూర్ గ్రామానికి చెందిన కావలి రాములు (55) అనే వ్యక్తి గ్రామ సమీపంలోని తమ వ్యవసాయ పొలాన్ని పరిశీలించేందుకు ఎప్పటి మాదిరిగానే గురువారం ఉదయం పొలానికి వెళ్ళారు. అకాస్మత్తుగా పాము కాటు వేయడంతో ఇంటికి చేరుకున్న రాములు ను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అప్పటికే రాములు మృతిచెందారు. కుటుంబానికి పెద్దదిక్కు గా ఉన్న కావలి రాములు పాముకాటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతి కి గురయ్యారు.

## బాలల భద్రత, రక్షణ, డ్రగ్స్ రహిత సమాజం

# లక్ష్యంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు





**వికారాబాద్, ఏప్రిల్ 30(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గురువారం జిల్లా ఎస్పీ స్నాహమెహ్రా ఐ పీ ఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోలీసు అధికారులు సిబ్బంది ప్రజలను సమీకరించి బాలల భద్రత, రక్షణ మరియు డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. క్షేత్రస్థాయిలో తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, డ్వాక్రా, ఐకేపీ గ్రూపుల సభ్యులు, మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్స్, ఆయా లకు, పంచాయతీ సెక్రెటరీ లకు , యువత, విద్యార్థులకు, ఇతరులకు ఈ అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో అధికారులు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి గ్రామీణ స్థాయిలో కమిటీలు చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మత్తు పదార్థాల, డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తోందని, గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు యువత క్రీడలు నిర్మాణాత్మక పనుల వైపు దృష్టి సారించాలని హితవు పలికారు. మహిళా భద్రత గురించి వివరిస్తూ వేధింపులకు గురయ్యే మహిళలు, బాలికలు భయపడకుండా షీ టీమ్స్ లేదా 100, 112నంబర్లకు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల ఆర్థిక మోసాల నుండి రక్షణ పొందవచ్చని వివరించారు. ప్రతి గ్రామంలోనూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులతో సహకరించాలని, అనుమానిత వ్యక్తుల సంచారంపై నిఘా ఉంచాలని కోరారు.గ్రామ స్థాయిలో ఉన్నటువంటి అధికారులు సమన్వయం తో పని చేసి ఇట్టి విషయాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ గారు తెలిపినారు. ఇందులో భాగంగా కోటపల్లి, యాలాల, కోడంగల్, బొంరాస్‌పేట కుబ్య నాయక్ తండా, దౌల్తాబాద్, పరిగి, నస్కల్, బంట్వారం, నవాబు పేట, తాండూరు, కుల్కచర్ల వంటి ప్రాంతాల్లో పర్యటనలు చేపట్టారు.

# జిల్లాలోని అన్ని బంకుల్లో సమృద్ధిగా పెట్రోల్ డీజిల్

ప్రజలు ఆందోళన చెందవద్దు
కలెక్టర్ మను చౌదరి వెల్లడి





**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్30 (నినాదం):** పెట్రోల్ బంకులలో సరిపడా డీజిల్, పెట్రోలు నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందళన చెందకూడదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. గురువారం శామీర్ పేట్ మండలంలోని తూంకుంటలోని పెట్రోల్ బంకును కలెక్టర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులలో సరిపడా డీజిల్, పెట్రోలు నిల్వలు ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందవద్దని అన్నారు. ఆయిల్ డిపోల నుండి సరఫరా కూడా సరిపోయేంత ఉన్నదని వినియోగదారులు సోషల్ మీడియాలో వార్తలు చూసి ఆందోళనకు గురికాకూడదన్నారు. పెట్రోల్ బంకులలో బారులు తీరవద్దని, ఎప్పటికప్పుడు బంకులలో ఇంధనం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వినియోగదారులు వారి అవసరాల మేరకు ఇంధనం కొనుగోలు చేయాలని, ఇంధనం సరఫరా పై భయాందోళనలు చెందవద్దని సూచించారు. ఆయిల్ కంపెనీ ప్రతినిధులను బంకు యజమానులు ఇండెంట్ పెట్టిన వెంటనే వారి ఇంధనం సరఫరా అయ్యేటట్లుగా చూడవలసిందిగా, జిల్లాలో ఒక్క బంకు కూడా డ్రై అవ్వకుండా చూడాలన్నారు. బంకు యజమానులు చాలా అడ్వాన్సుగా ఆయిల్ కంపెనీలకు ఇంధనం లోడ్ కొరకు ఇండెంట్ పెట్టాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మే 2న పట్టణ సభ




**వికారాబాద్,ఏప్రిల్ 30(నినాదం):** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంబంధించి మే రెండున నిర్వహించే పట్టణ సభకు సంబంధించి గురువారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఎంపీడీవో లతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మాట్లాడారు. సూచించిన నిబంధనలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# కోనాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



**కొల్చారం, ఏప్రిల్ 30,(నినాదం ):** కొల్చారం మండలంలోని కొనాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మోతుకు నిర్మల మల్లేశం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దనీ, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుణుకుల పల్లి మురళి ధర్ రావు వార్డు మెంబర్లు ఎల్లేశం బండి అంజయ్య గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి... ఆరోగ్యంగా జీవించాలి

దేవ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ శ్రీ చిన్ను




**జవహర్ నగర్, ఏప్రిల్ 30 (నినాదం):** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యంగా జీవించాలని దేవ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ శ్రీ చిన్ను పేర్కొన్నారు. దేవ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు సిబ్బందిచే మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ శ్రీ చిన్ను హాజరై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన నాణ్యమైన జీవితం గడపాలని అలాగే కళాశాల విద్యార్థులు పారా మెడికల్ విద్యార్థులుగా సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడాలని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు కళాశాల నుండి చక్రిపురం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సిఐ భాస్కర్ రెడ్డికి, సతీష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఫ్యాకల్టీ సభ్యులు రోస్లిన ఇంద్ర, ప్రియాంక, మమత, స్నేహ తదితరులు పాల్గొన్నారు.



పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన అనాధ చిన్నారులు దర్శన్, సిద్ధార్థ్, సురేష్ లను సన్మానిస్తున్న, అబ్దుల్ గంజ్ పోలీస్ స్టేషన్ డిఐ రవి, ఎస్సైలు స్వప్న, నరేందర్ రెడ్డి తదితరులు..
హైదరాబాద్, ఏప్రిల్ 30 ( నినాదం)

# అంగన్వాడీల సంక్షేమానికి పెద్దపీట

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..
అంగన్వాడి ఉపాధ్యాయులకు మొబైల్ ఫోన్ల పంపిణీ





**పటాన్చెరు, ఏప్రిల్ 30(నినాదం):** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. నియోజకవర్గ పరిధి లోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 153 మంది. ఉపాధ్యా యులకు ప్రభుత్వం అందించిన మొబైల్ ఫోన్లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి అంగన్వాడి కేంద్రాన్ని డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా ప్రతి అంగన్వాడి ఉపాధ్యాయురాలికి మొబైల్స్ పంపిణీ చేయడం జరుగుతుం దని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయరాం నాయక్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో ఆర్టిస్ట్ ఇన్ రెసిడెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న డి.సాయి కుమార్

చెరియల్ స్క్రోల్ పెయింటింగ్
వారసత్వం వహించిన డి సాయి కుమార్






**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ శ్రీ చిత్తారమ్మ దేవి నగర్ కు చెందిన డి సాయికుమార్ స్క్రూల్ పెయింటింగ్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా అరుదైన గౌరవం దక్కించు కున్నారు. ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ చిత్తారంబ దేవి నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డి సాయికుమార్ మాట్లాడుతూ 2026 ఏప్రిల్ 15 నుండి 23 వరకు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఆర్టిస్ట్-ఇన్-రెసిడెన్స్' కార్యక్రమంలో పాల్గొనే అరుదైన గౌరవం నాకు లభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మక వేదికపై చెరియల్ స్క్రోల్ పెయింటింగ్ గొప్ప వారసత్వానికి ప్రాతినిధ్యం వహించి, పంచుకోవడం గర్వించదగిన క్షణం అని వివరించారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ ఈ గౌరవం చిత్తారమ్మ దేవి నగరకే కాకుండా మన తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని ప్రకటనలో తెలిపారు .

# ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలోమౌళిక వసతులు కల్పిస్తాం

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సీఎంసి కొంపల్లి సర్కిల్ విజి హోమ్స్ నందు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వీధి దీపాలు వెలగకపోవడం, దోమల బెడద, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, ఫుట్ పాత్ ల నిర్మాణం వంటి సమస్యలను స్థానిక కాలనీలవాసులు ఎమ్మెల్యే కు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా గత 12 ఏళ్లుగా కుత్బుల్లాపూర్ లోని జిహెచ్ఎంసి తో పాటు శివారు మున్సిపాలిటీల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు దోమల బెడద సమస్యను వెంటనే అరికట్టేందుకు ఫాగింగ్ చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, ఈఈ సుబ్రహ్మణ్యం, వాటర్ వర్క్స్ డీజీఎం శ్రీవాణి రెడ్డి, ఏఈ శ్రీనివాస్ లతో పాటుగా వివిధ విభాగాల అధికారులు, వీజీ హోమ్స్ వాసులు సతీష్ గౌడ్, పరమేశ్వర్,సూర్య ప్రకాష్, ప్రదీప్, కిరీటి, సురేందర్, ప్రణీత్, రంజిత్, గోపి, భరత్, వినోద్, అరుణ్, సాయి, సతీష్, సుజిత్, శివా, వెంకట్, రమేష్, చక్రి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు జెండా కుమార్, తెల్లా వినోద్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, నాయకులు వాసుదేవ రెడ్డి మోహన్ రావు, శ్రీనివాస్ రెడ్డి, విమల్, మహిళా నాయకురాలు శారదా, ఇందిరా రెడ్డి పాల్గొన్నారు.

# ఏన్‌జిఓస్ కాలనీ వివేకానంద పార్క్‌ని సర్వంగ సుందరంగా తీర్చి దిద్దుతా

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్ బినగర్, ఏప్రిల్ 30 (నినాదం) :** నియోజకవర్గంలో ఉన్న పార్కుల్లో అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఎల్బీనగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్.జీ.ఓస్ కాలనీలో ఉన్న స్వామి వివేకానంద పార్క్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు గురువారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వివేకానంద పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పార్కులో పర్యటించారు. పార్క్ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను అసోసియేషన్ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా యోగ షెడ్ నిర్మాణం, అసోసియేషన్ భవనానికి రంగులు వేయడం, టాయిలెట్ల మరమ్మతులు మహిళల కోసం ప్రత్యేక టాయిలెట్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు,వాకింగ్ ట్రాక్ పునర్నిర్మాణం,ఓపెన్ జిమ్ పునర్నిర్మాణం, మంచినీటి సదుపాయం,నూతన బోర్ కనెక్షన్ కల్పించడం వంటి అంశాలను కోరారు. అదేవిధంగా పార్కులో చెత్త చెదారం పేరుకుపోవడం, కుక్కలు విపరీతంగా సంచరిస్తున్న సమస్యలను ప్రస్తావిస్తూ, కుక్కలు లోపలికి రాకుండా పార్క్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పార్క్ బయట గోడలకు స్టిక్కర్లు అంటించకుండా చూడాలని కోరారు. ఈ సమస్యలపై స్పందించిన సుధీర్ రెడ్డి వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే టాయిలెట్స్,పార్క్ ఫెన్సింగ్,వాకింగ్ ట్రాక్, నూతన బోర్ కనెక్షన్, తదితరులు అంశాల మీద సంబంధించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నూతన యోగ షెడ్డు నిర్మాణం కోసం కటిక రెడ్డి అరవింద్ రెడ్డి ముందుకు రావడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి. నగర్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మాధవరం నరసింహారావు,మనోజ్,భాస్కర్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంచిరెడ్డి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణ, జాయింట్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, రవిశంకర్, వీరాస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, అడ్వైజర్స్ మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు జంగారెడ్డి, జంగయ్య, సుధాకర్ రెడ్డి, సభ్యులు తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చార్మినార్ జీహెచ్ఎంసీ నూతన జోనల్ కమిషనర్‌గా కే.సత్యనారాయణ బాధ్యతలు




**చార్మినార్ ఏప్రిల్ 30 (నినాదం):** చార్మినార్ జోన్ జీహెచ్ఎంసీ నూతన జోనల్ కమిషనర్ గా కే. సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ జోనల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన సోలిపేట శ్రీనివాస్ రెడ్డి రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ గా బదిలీ కాగా అయన స్థానంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ (అడ్మిన్ అండ్ లీగల్) గా విధులు నిర్వహిస్తున్న కే. సత్యనారాయణను జోనల్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చాంద్రాయణ గుట్ట నర్కి పూల్ బాగ్ లోని జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి నుంచి ఆయన నూతన బాధ్యతలు చెప్పటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జోన్ పరిధిలోని మలక్ పేట్, సంతోష్ నగర్, యాకుత్ పురా, చార్మినార్, మూసారం బాగ్ సర్కిళ్ల పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.
అనంతరం చార్మినార్ జోన్ పరిధిలోని అన్నీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ పలు విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జోనల్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు

# డ్యామ్ సేఫ్టీ నివేదికను కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారు!

## మేడిగడ్డ పునరుద్ధరణ ఇంకెప్పుడు రెండున్నర ఏళ్ల కాలయాపన చేసిన సీఎం

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 30 నినాదం**



కాళేశ్వరం డ్యామ్ సేఫ్టీ నివేదికను సీఎం రేవంత్ రెడ్డి కోల్డ్ స్టోరేజ్ లో పెట్టారని రెండున్నరేళ్లుగా కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల టిఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు కుంగి పోవడం తక్షణమే మరమ తు చేపట్టకుండా కెసిఆర్ ను దోషిగా చూపాలననే దురుద్దేశంతో మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. రానున్న రోజుల్లో ఎలినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు ఛాయలు అల్లుకుంటే కాళేశ్వరం దిక్కు అవుతుందని అన్నారు. ఇప్పటి వరకు కనీసం సాయిల్ పరీక్ష కూడా చేపట్టలేదని కాంగ్రెస్ మేనిఫెస్టో లో తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపడు తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం చేపట్టలేద న్నారు.ఆనాటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి తుమ్మడి హేటి వద్ద 152 మీటర్లు కు అంగీకరించకపోవడంతో ఆశించిన మేరకు నీరులభ్యం అయ్యే మేడగ్గడ వద్దసుమారు 300 టి ఎంసలభ్యతతోపాటు8 నెలల పాటు నీరుఅందుబాటులో ఉంటుందని మేడగడ్డ వద్దబ్యారేజ్ నిర్మాణం చేపట్టారని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసి, నీటిని వినియోగంలోకి తీసుకువచ్చారన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో 78 కిలోమీటర్ల కలువలు తవ్వారన్నారు.జైపూర్ వాగు ద్వారా సుందిల్ల ఎగువకుతరలించుకునే అవకాశం ఉందన్నారు.రెండున్నరేళ్ల జాప్యానికి కారణం వెతికేందుకు రేవంత్ రెడ్డి కొత్త కుట్ర తెరపైకి తీసుకువస్తున్నారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి లేఖ మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలి..చర్చలు చేపట్టాలి.. లేదంటే కేంద్ర జలవనరుల శాఖతో చేపట్టాలన్నారు.ఎమ్మెల్సి నియామకాల్లో అమిత్ షాతో సత్ సంబంధాలతో పూర్తి చేసుకున్నారు. అదేవిధంగా మేడిగడ్డ పునరు ద్ధరించాలన్నారు.150 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మాణం కిషన్ రెడ్డి కి బాధ్యత అప్పజెప్పుతున్న అంటున్నారు. కిషన్ రెడ్డి ఎవరు..అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి సీఎం బాధ్యత చేపట్టిన వెంటనే ఆనాడు ఈ అంశాన్ని తెరమీదికి ఎందుకు తీసుకురాలేదన్నారు.తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ, కాలువల రీ డిజైన్ కేవలం 10 వేల కోట్లతో చేపట్టే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ల లో మేడిగడ్డ మరమ్మతు కు చర్యలు చేపట్టలేదన్నారు.మేడిగడ్డ మరమ్మతులపై శ్రద్ధ చేపడితే ఇప్పటికే పూర్తి అయ్యేదన్నారు.ప్రజలు మార్పు కోరుతున్నారు. నిద్రలో కూడా ఫోర్త్ సిటీ గుర్తు చేసుకుంటున్నారు నేను నా కుటుంబం ఆర్థికంగా బాగుపడితే చాలు..తెలంగాణ ఏమైనా పర్వాలేదు అన్నట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు.కట్టిన ఇళ్లు.. పెట్టిన పొయ్యి మాదిరి నీటిని ఎత్తిపోసేందుకు బ్యారేజ్ సిద్ధంగా ఉందన్నారు.జగిత్యాల లో కెసిఆర్ సభ కు జంకి రేవంత్ రెడ్డి మేడిగడ్డ వద్దకు వెళ్ళి, నిర్మాణాత్మకమైన చర్యల చేపట్టకుండా విమర్శలతోనే కాలం గడుపుతుండు అన్నారు.

**ఎల్ నినో ప్రభావం చూపితే రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి.**

రాష్ట్రంపై ఏదైనా ప్రభావం చూస్తే రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని రెండున్నర ఏళ్ల జాబియానికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు.కేసీఆర్ దూరదృష్టితో కరువు వచ్చిన తట్టుకొని నిలబడటానికి సాగు నీరు, త్రాగునీరు అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, ఎస్ ఆర్ ఎస్ పి కి రివర్స్ పంపింగ్ నిదర్శనమన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వర ప్రదాయిని గా మారిందన్నారు. కేసీఆర్ ను దోషిగా నిలపాలని ఉద్దేశంతో మరమతు చేపట్టకుండా జాప్యం చేస్తున్నారు ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత వైస్ చైర్ పర్సన్ హరిచరణ్ రావు తదితరులు పాల్గొన్నారు




# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం

## మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 30 నినాదం**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎట్టి పరిస్థితుల్లోను నిర్దేశించిన లక్ష్యాల మేరకు ముందుకు సాగాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేసారు. ఇందిర్మ గృహాల నిర్మాణంపై ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం రూ.5,808 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఏటా 3,500 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. గురువారం నాడు హిమాయత్ నగర్ లోని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 13 శాసన సభ నియోజకవర్గాల ఇందిరమ్మ ఇళ్ల పనుల సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగించారు. రెవిన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ




సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, లక్ష్మణకుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎంపీలు, ఎంఎల్యేలు, ఎంఎల్సీలు, కార్పోరేషన్ ఛైర్మన్లు, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి గౌతమ్, కలెక్టర్లు, పలు విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు లేవనెత్తిన సమస్యలను తక్షణం పరిష్కరించాలని సూచించారు. అటవీ భూములకు సంబంధించిన అంశాలను ఆ శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఫారెస్ట్ క్లియరెన్సుల కారణంగా ఇళ్ల నిర్మాణం కుంటుపడటానికి వీలు లేదని పేర్కొన్నారు. కలెక్టర్లు తమ విచక్షణాధికారాలను ఉపయోగించి ఫారెస్టు భూముల పరిహారం లాంటి అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు. క్షేత్ర స్థాయిలో కూడా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెప్పారు. కలెక్టర్లు నిబంధనల పేరుతో జాప్యం చేయకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. గృహ నిర్మాణాల లక్ష్యాలను చేరుకోలేని అధికారులను ఉపేక్షించేది లేదని శ్రీధర్ బాబు హెచ్చరించారు.




# దృశ్యం-3 టీజర్ విడుదల



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ 'దృశ్యం 3' టీజర్ ఎట్టకేలకు విడుదలైంది. బుధవారం సాయంత్రం విడుదలైన ఈ టీజర్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ వీడియోలో గత రెండు భాగాలకు సంబంధించిన కీలక ఘట్టాలను గుర్తు చేస్తూనే, మూడో భాగంపై భారీ అంచనాలను పెంచేశారు దర్శకుడు జీతూ జోసెఫ్. గతంలో తన కుటుంబాన్ని రక్షించుకోవడానికి అత్యంత ధైర్యంగా, ప్రశాంతంగా ఎత్తుగడలు వేసిన జార్జ్ కుట్టీ, ఈసారి మాత్రం తీవ్రమైన భయంలో కనిపిస్తుండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 'ఇప్పుడు నాకు భయంగా ఉంది సార్.. నన్ను ఇంకెవరో గమనిస్తున్నారని అనిపిస్తోంది' అంటూ మోహన్‌లాల్ చెప్పే డైలాగ్ ఈసారి కథలో ఏదో పెద్ద ప్రమాదం పొంచి ఉందని సూచిస్తోంది. ఈ టీజర్‌లో మీనా, అన్సిబా, ఎస్తేర్ అనిల్ తో పాటు ఆశా శరత్ వంటి పాత పాత్రలన్నీ కనిపించి సందడి చేశాయి. ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై ఆంటోనీ పెరుంబవూర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మోహన్‌లాల్ పుట్టినరోజైన మే 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ మూడవ భాగంతోనే సెన్సేషనల్ సిరీస్‌కు ముగింపు పలకనున్నట్లు తెలుస్తోంది. ఇక మలయాళ టీజర్ రావడంతో తెలుగులో విక్టరీ వెంకటేష్ నటించే రీమేక ఎప్పుడుంటుందా అని టాలీవుడ్ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతానికి తెలుగు రీమేక్ పై ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికీ, మలయాళ వెర్షన్ విడుదలైన తర్వాత అక్కడ వచ్చే స్పందనను బట్టి రీమేక పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

NINADAM CINEMA

## భోగిలో... కందుల సులోచనగా అనుపమ

టాలీవుడ్ నటుడు శర్వానంద్ కథానాయకుడిగా దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి' . ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షుటింగ్ జరుపుకుంటుడగా తాజాగా ఈ సినిమా నుంచి కథానాయిక అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాలో అనుపమ కందుల సులోచనా రాణి అనే గ్రామీణ యువతిగా కనిపించబోతుంది. చేతిలో క్యారేజీ, మోదుగ ఆకులు పట్టుకుని ఉన్న పోస్టర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. 1960ల నాటి తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దు నేపథ్యంలో ఈ సినిమా సాగబోతున్నట్లు సమాచారం. సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న ఈ హై–వోల్టేజ్ డ్రామాలో శర్వానంద్ ఊరమాస్ అవతారంలో కనిపిస్తుండగా, అనుపమ పరమేశ్వరన్ మరియు డింపుల్ హయాతీ ఫీమేల్ లీడ్స్ గా నటిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 28, 2026 న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.



## ఓటిటిలోకి బైకర్ విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ నటించిన లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా 'బైకర్' ఓటీటీలోకి రాబోతుంది. భారత దేశంలోనే మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రం, థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోనే డిజిటల్ ప్రేక్షకులను పలకరించబోతోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్



హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స భారీ ధరకు దక్కించుకుంది. దీంతో ఈ చిత్రం మే 1 నుంచి నెట్‌ఫ్లిక్సలో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది. ఇక హిందీలో ఈ సినిమాను 'శర్వా' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు.

## అగధలో మంజుల మనవరాలు జోవిక



ప్రముఖ సీనియర్ దర్శక నిర్మాత ఎమ్మెస్ రాజు ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. హారర్ జానర్‌లో రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా ఆసక్తికరమైన అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమా ద్వారా తమిళ నటి వనితా విజయ్ కుమార్ కుమార్తె,అలనాటి మంజుల మనవరాలు జోవిక విజయ్ కుమార్ టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. చిత్రంలో ఆమె 'హరిణి' అనే పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తుండగా, దీనికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో ఆమెను ఒక తీవ్రమైన శక్తిగా అభివర్ణించారు మేకర్స్. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బాలుసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రావణ్ రెడ్డి 'సింహ'గా, కామాక్షి భాస్కర్ల 'మహాదేవి'గా నటిస్తుండగా, ఉల్కా గుప్తా, షిజు అబ్దుల్ రషీద్ వంటి తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మరియు హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ సినిమాకు సుమారు 45 నిమిషాల పాటు సాగే భారీ వీఎఫ్ఎక్స ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రానికి రాకేష్ వెంకటాపురం సంగీతాన్ని అందిస్తుండగా, నాని చమిడిశెట్టి ఛాయాగ్రహణం, జునైద్ సిద్ధిఖీ ఎడిటింగ్ మరియు రాజీవ్ నాయర్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ప్రళయ్ మూవీ పనుల్లో రణ్‌వీర్ బిజీ



'ధురంధర్ 2' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు నటుడు రణ్‌వీర్ సింగ్. ఈ సినిమా హిట్ తర్వాత గతంలో అంగీకరించిన కొన్ని సినిమాల నుంచి ఆయన వైదొలుగుతున్నారంటూ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రళయ్ టీమ్ స్పందించింది. ఆయన ఈ సినిమా నుంచి వైదొలగలేదని స్పష్టం చేసింది.రణ్‌వీర్ సింగ్ హీరోగా జై మెహతా తెరకెక్కిస్తున్న చిత్రమిది. వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు కూడా ఇటీవల ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో టీమ్ స్పందిస్తూ.. 'రణ్‌వీర్, జై ఇద్దరూ ప్రళయ్ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. నిరంతరం చర్చలు జరుపుతూ స్క్రిప్ట్‌ను లాక్ చేశారు. ప్రస్తుతం ప్రీ–ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడని ఓ భారీ అద్భుతాన్ని తెరపై ఆవిష్కరించేందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది. ఆగస్టులో ప్రళయ్ షూటింగ్ ప్రారంభమవుతుంది' అనీ వెల్లడించింది. దీనికోసం హిందీ చిత్రాలలో మునుపెన్నడూ చూడనివిధంగా ఓ ప్రపంచాన్ని నిర్మించనున్నామని చిత్రబృందం తెలిపింది. ఇక ప్రళయ్ విషయానికి వస్తే.. ప్రముఖ బాలీవుడ్ నిర్మాత హన్సల్ మెహతా కుమారుడు జై మెహతా ఈ చిత్రంతో వెండితెరకు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గతంలో ఆయన 'స్కామ్ 1992', 'లూటేరే' వంటి వెబ్‌సిరీస్‌లకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఇక, రణ్‌వీర్ 'డాన్ 3' నుంచి వైదొలిగినట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

## కల్కిలో నటంచడం లేదు



రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు నాగ్ అశ్విన్‌ల కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి 2898ఏడీ' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం సెట్స్‌పై ఉన్న ఈ చిత్ర సీక్వెల్‌కు సంబంధించి గత కొద్దిరోజులుగా ఒక ఆసక్తికర వార్త నెట్టింట హల్చల్ చేస్తోంది. టాలీవుడ్ సీనియర్ నటుడు జేడీ చక్రవర్తి ఈ రెండో భాగంలో ఒక కీలక పాత్ర పోషిస్తున్నారని జోరుగా ప్రచారం సాగుతుంది. అయితే తాజాగా తన సినిమా 'గాయపడ్డ సింహం' ప్రమోషన్లలో పాల్గొన్న ఆయన ఈ రూమర్లపై స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. 'కల్కి 2'లో తాను నటిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని, ఇప్పటివరకు తాను ఎలాంటి షూటింగ్‌లోనూ పాల్గొనలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రచారాన్ని కేవలం సరదాగా ఎంజాయ్ చేశానని చెబుతూ, ఆ వార్తలకు జేడీ స్వస్తి పలికారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787